అశోకా కాండత్ పుడ్ - ఫేస్ - టాల్కం - ఆల్బర్ప్స్ - పౌడర్సు చర్మ సౌందర్యమును బహిర్గత మొనరించును. చర్మ వ్యాధులను నివారించును.
విజయా కెమికల్సు వేపేరి మద్రాసు-7

ఆంధ్రపత్రిక

301542

Regd No. M 1118 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 156

శనివారం 7-9-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మి జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ-2



బస్సు రేట్లు పెంచరాదని ప్రభుత్వ నిర్ణయం

ప్రజల వ్యతిరేకాందోళన ఫలితం: రవాణామంత్రి శ్రీ గురుమూర్తి ప్రకటన

బస్సులబాధ ఇప్పటికే ఎక్కువగ వున్నదని ఒప్పుకోలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 6 :

రవాణా, కార్మికశాఖలమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ ప్రతిపాదించినరీతిని బస్సుఛార్జీలు హెచ్చించడం జరగదని ప్రకటించారు.

మైలుకు ఒక నయాపైసా చొప్పునఛార్జీని హెచ్చించాలని కార్పొరేషన్ ప్రతిపాదించవున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భమున గెజెట్‌లో ప్రకటన జరిగాక ఈ ప్రతిపాదనకు వ్యతిరేకముగా పెద్ద ఆందోళన జరిగింది. ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు అందాయి.

"ప్రజల విజ్ఞప్తులను సావధానముగా పరిశీలించనిమీదట, ఇప్పటికే ప్రజలు పన్నులభారముతో క్రుంగిపోతున్నందున, కార్పొరేషన్ ప్రతిపాదించినట్లు ఛార్జీలను పెంచడము సబబుగాదని ప్రభుత్వము భావించి ఛార్జీలను యథాతథంగావుంచాలని నిశ్చయించినట్లు శ్రీ గురుమూర్తి చెప్పారు.

"అయితే రోడ్డురవాణా కార్పొరేషన్ ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను గూర్చి ప్రభుత్వానికి తెలుసును. మోటారు వాహనాల పన్ను చట్టము క్రింద కార్పొరేషన్ రు 1½ కోట్లు పన్ను చెల్లించవలసివుంది. అంతేగాక కార్పొరేషన్‌లో ప్రభుత్వము పెట్టుబడికి సరిసాటి 21 లక్షలు వడ్డీ కింద చెల్లించాలి. (కార్పొరేషన్‌లో రు 4.55 కోట్లు రాష్ట్ర) ప్రభుత్వము పెట్టుబడి కేంద్రము పెట్టుబడి రు 1.51 కోట్లు వుంది.)

కార్పొరేషన్‌కు కొంతభారము తగ్గించే నిమిత్తము 1962-63 సంవత్సరానికి తమ పెట్టుబడిపై వసూలును వాయిదా వేయాలని ప్రభుత్వము నిశ్చయించింది" అని శ్రీ గురుమూర్తి అన్నారు.

ఆర్థికస్థితిని చక్కబరచుటకు కార్పొరేషనుకు కొన్ని సూచనలు చేసినట్లు గూడా శ్రీ గురుమూర్తి తెలియజేశారు.

అవి: ట్రిప్పులరద్దును తగ్గించడము. దిన సరి తిరిగేదూరము హెచ్చింపు. నిర్వహణ, మరమ్మతులకు మంచివిధాలు. విడిభాగాలు, టైర్లమీద ఖర్చు తగ్గింపు. బస్సులు భర్తీగా తిరిగే ఏర్పాటుచేయడం.

ప్రస్తుతము బస్సులు 46% భర్తీగా వుంటున్నాయనీ, సీట్లు ఖాళీగా వుండకుండా చూడాలనికూడా కార్పొరేషన్‌కు సూచించబడింది.

టైర్లను మరమ్మతుచేసి ఎక్కువకాలం ఉపయోగించేందుకుగాను 'వల్కనైజింగ్' కర్మాగారమును ఏర్పాటు చేయవలసిందిగా కార్పొరేషన్‌కు వలవో ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు. సిబ్బంది ఎగవేతను అరికట్టాలని కూడా సూచించబడిందన్నారు.

ఈ చర్యలు తీసుకుంటే కార్పొరేషన్ ఆర్థికస్థితి మెరుగు అవుతుందని శ్రీ గురుమూర్తి ఆశించారు.

దూరముతక్కువ సర్వీసులు లాభసాటిగా వున్నాయనీ వీటి ద్వారా కార్పొరేషన్‌కు సంవత్సరానికి అదనముగా రు 6 లక్షలు లభిస్తున్నాయని మంత్రి చెప్పారు.

కర్నూలుజిల్లాలో జాతీయ కరణం రెండవదశ వచ్చే జనవరి నాటికి పూర్తిఅవుతుందన్నారు.

నుంతిగిరి ఈ ప్రకటనకు వివిధరాజకీయ పక్షాలు, మధ్యతరగతి జనము. విద్యార్థిలోకము హర్షము ప్రకటించాయి.

టారు చట్టం

సవ్యమైనదేనని తీర్పు: రిట్ త్రోసివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ సెప్టెం 6: 1963సంవత్సరపుమోటారు వాహనముల పన్ను చట్టము చెల్లదంటూ మోటారు రవాణా నిర్వాహకులు వేసిన రిట్ దరఖాస్తులను త్రోసివేస్తూ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, న్యా॥ కె. వి. యల్. నరసింహం నేడు తీర్పుఇచ్చారు.

రాష్ట్రంలో రోడ్డు నిర్వహణకు ప్రభుత్వము పెట్టే ఖర్చుకు ఈ పన్నుద్వారా వచ్చే ఆదాయం చాలా తక్కువ అయినందున పైన చెప్పినచట్టము పరిహరన్యాయముల చట్టమని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు.

ఛార్జీలు పెరిగినందున పన్నులు చెల్లించిన తరువాత, నిర్వహణఖర్చులు భరించిన తరువాతగూడా లాభాలు భాగా మిగులుతాయనీ అందువల్ల చట్టమువల్ల ఏమి బాధలేదనీ న్యాయమూర్తులు తమ తీర్పులో పేర్కొన్నారు.

బొకారోకు సహాయాన్ని నిల్పివేయడి

ఋణాలమంజూరు: అమెరికాయత్నం

వార్తలుకూడా వస్తున్నాయి. బొకారోకు ఎట్లాగూ సహాయ చెయ్యడంలేదుగనుక, అందు నిమిత్తం ఇంతవరకు కేటాయించిన మొత్తము విడిఋణాల రూపంలో భారత్‌కు సమకూర్చాలని అమెరికా యోచిస్తున్నట్లు ఈ వార్తలవల్ల తెలుస్తున్నది.

బొకారో విషయం అంతా సవ్యంగా జరిగితే, ప్రతిపాదిత సహాయాన్ని ఉపసంహరించేందుకుగాను అమెరికా ప్రభుత్వం 89 కోట్ల 10 లక్షల డాలర్ల డబ్బును కేటాయించి వుంచింది. ఈ మొత్తంలో 43 కోట్ల 50 లక్షల డాలర్లు ఈ సంవత్సరం సహాయం క్రింద భారతదేశానికి సమకూర్చాలని గూడా అనుకున్నారు. అందువల్ల ఇప్పుడు అమెరికా ప్రభుత్వం తన ఉద్యోగులను, బొకారోకు కేటాయించిన ఈ సహాయాన్ని మరో విధంగా భారతదేశం సహాయం కోసం వాడటాన్నిగురించి ప్రణాళికలు తయారు చేయవలసిందిగా ఆజ్ఞాపించినట్లు తెలియవస్తున్నది.

ఈ వ్యవహారం ఇట్లా విచిత్ర పరివర్తనాన్ని చెందుతున్నందువల్ల అమెరికా ప్రభుత్వం, ఇప్పుడు ఈ మొత్తంలో కొంత భాగాన్ని భారతదేశానికి అత్యవసరమైన దిగుమతులకోసం మరల కేటాయించ వచ్చునని, ముఖ్యంగా ప్రాజెక్టులతో ముడిపెట్టకుండా భారత్‌కు అప్పులుగా ఈ మొత్తంలో పరికొంత భాగాన్ని సమకూర్చవచ్చునని తెలియవస్తున్నది.

భారతదేశంలో ప్రభుత్వ రంగంలో ఎరువుల కర్మాగారం నిర్మాణానికి వచ్చే ఏడు ఈమొత్తంలోంచి తగినంత ఋణాన్ని సమకూర్చవచ్చునని గూడా కొంతమంది అంటున్నారు.

అంతేగాక ధనాభావంచేత నాన్నవ్రణాళికలో వేసిన కొన్ని విద్యుత్ ప్రాజెక్టులకు, ఇప్పుడు విదేశీ ద్రవ్యం అభావంవల్ల ఆలస్యం అవుతున్న విద్యుత్ ప్రాజెక్టులకు గూడా అమెరికా సహాయంపుష్కలంగా లభించగల అవకాశ ఇప్పుడు ఏర్పడుతున్నట్లు గూడా పరిశీలకులు భావిస్తున్నారు. (స. టి. ఐ-నాఫెన్)

కాశ్మీర్ సమస్యపై నెహ్రూకు కెనెడీలేఖ

విదేశాంగశాఖ ధృవీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: కాశ్మీర్ సమస్యపై అధ్యక్షుడు కెనెడీనుంచి శ్రీ నెహ్రూకు ఒకలేఖ అందినట్లు విదేశాంగ వ్యవహారాలశాఖ ప్రతినిధి నేడు ధృవపరచారు.

ఈలేఖ కిందటివారం మధ్యలో వచ్చిందనీ, దానికి సమాధానం పంపబడ్డదనీ ఆయన చెప్పారు. (నెహ్రూ సమాధానం రాజ్యసభలో అంతర్జాతీయ వ్యవహారాల చర్చకు ప్రధాన మంత్రి యిచ్చిన సమాధానం పద్దతిలో ఉన్నట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

నెహ్రూ సూచనకు కెనెడీ ఆమోదించే అవకాశం: త్వరలోనే లేఖ రావచ్చు

వాషింగ్టన్, సెప్టెంబరు 6:

బొకారో కర్మాగారం సహాయంపై భారత ప్రభుత్వం అభ్యర్థనను అవసరమైతే ఉపసంహరించుకుంటామంటూ శ్రీ నెహ్రూ వ్రాసిన ఉత్తరాన్ని గురించి త్వరలోనే శ్రీ కెనెడీ నిర్ణయం వెలువడుతుందని, ఈ విషయంలో శ్రీ నెహ్రూ సూచనను అమెరికా అధ్యక్షులు ఆమోదించవచ్చునని తెలియవస్తున్నది.

ఈ సహాయాన్ని ఉపసంహరిస్తున్నట్లు తెలియజేస్తూ శ్రీ నెహ్రూకు, శ్రీ కెనెడీ వ్రాయదలచుకున్న ఉత్తరం ఇప్పుడు రచనా క్రమంలో వున్నట్లు, త్వరలో దాని అమెరికా అధ్యక్షులు ఢిల్లీకి పంపనున్నట్లుగూడా తెలియవస్తున్నది.

న్యూయార్కు టైమ్సుగూడా నిన్న ఇట్టి వార్తను ప్రకటించింది. బొకారోకుసహాయం విషయమై పెట్టుకున్న అభ్యంతరాలు అమెరికా ఇంతటితో వదులుకుంటున్నట్లు శ్రీ కెనెడీ భారతప్రధానికి త్వరలో తెలియజేయగలరని ఈ పత్రిక కొన్నివార్తలు ప్రకటించింది.

అయితే శ్రీ కెనెడీ, శ్రీ నెహ్రూకు వ్రాసే ఉత్తరంలో, తిరిగి ముందుముందు భారతదేశం ఈ కర్మాగారంకోసం సహాయాన్ని అర్థించేందుకు వీలైన విషయాలు ఒకటి ఉదహరించబడవచ్చునని గూడా న్యూయార్కు టైమ్సు వార్తలు తెలుపుతున్నాయి.

పోతే ఇదివరకు దీనిగురించి ఇతరమైన

ఉపాధ్యాయుల సంక్షేమ దినం

రాజధాని పాఠశాలలకు శలవు

హైదరాబాద్, సెప్టెంబర్ 6: విద్యామంత్రి శ్రీ సి. వి. జి. రాజు ప్రకటన పురస్కరించుకొని ఉపాధ్యాయుల సంక్షేమ దినము సందర్భమున రాజధానిలోని పాఠశాలలన్నిటికి నేడు శలవు ఇచ్చారు.

'వెల్కో' వాటాల విక్రయ వ్యవహారం

దామోదరరెడ్డి, తారపోర్ వాలాలపై నేరారోపణ

హైదరాబాద్, సెప్టెంబర్ 6: 'వెల్కో కేసు'లో ఆరవ నగర మాజిస్ట్రేటు శ్రీ ఐ. రామనారాయణరెడ్డి నిన్న పూర్వము హైదరాబాద్ ప్రభుత్వములో ఆర్థిక కార్యదర్శిగా పనిచేసిన శ్రీ సి. దామోదరరెడ్డి, నైజాం ఆర్థిక సలహాదారుడు ఖాన్‌బహదూర్ సి. బి. తారపోర్‌వాలాలపై నేరారోపణ చేశారు.

నేరస్థులిద్దరు నిర్దోషులమని చెప్పుకొని విచారణ జరిపించాలని కోరారు.

ఐ. పి. సి. 420, 120 (బి), 468, 471 శిక్షాస్మృతి క్రింద శ్రీ దామోదరరెడ్డి పై నేరశిక్షలు 420, 120 (బి), 468, 471, 409వ క్రింద శ్రీ తారపోర్వాలపై 10680 వెల్కో వాటాల కుంభకోణంలో ప్రభుత్వాన్ని మోసముచేసి పెద్ద మొత్తము దుర్వినియోగముచేసినట్లు ఆరోపించబడింది. ఈ లావాదేవీలో డమ్మీడీ కర్పుపెట్టకుండా నైజాం పెద్ద లాభముపొందారు.

నేరారోపణపత్రములో ఇలావుంది: "పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వము ఆర్థికశాఖలో పనిచేసిన నేరస్థులు ఇద్దరు ప్రభుత్వాన్ని మోసముచేసి నైజాంకు లాభము చేకూర్చాలని కుట్రపన్నారు. అందుకుగాను ఉభయులు తాతా లోకోమోటివ్స్‌లో డైరెక్టర్లు. కొత్త వాటాలను సమాధానపరచుటకు జారీచేయాలనే కంపెనీ తీర్మానము వారికి ముందుగానే తెలుసు. మంత్రి అడిగినకూడా శ్రీ దామోదరరెడ్డి చర్య తీసుకోకుండా, మార్కెటురేట్లు' సమాధానము తెప్పించడకు డాఊరుకున్నారు.

రెండవనేరస్థుడు నిధిని నైజాంకు లాభించే విధంగా దుర్వినియోగముచేశారు.

న్యాయవాది శ్రీ బి. రామచంద్రరావు ప్రసిక్యూషన్‌తరపున, శ్రీ పోరస్‌రెడ్డి, శ్రీ బాబుల్ రెడ్డి శ్రీ దామోదరరెడ్డి తరపున, శ్రీ పురుషోత్తం, శ్రీ అన్వరుల్లాషా శ్రీ తారపోర్వాలా తరపున హాజరయ్యారు.

నేరస్థులలందరి వత్రాలను సాధీనముచేసుకున్నట్లు ఎస్. పి ఇ తాలూకు శ్రీ జె. యం. ప్రభాకర్‌ను 25వ తేదిన ప్రాసిక్యూషన్ తరపున విచారిస్తారు. ఆ తరువాత రోజువారీ విచారణకు తేదీ నిర్ణయమవుతుంది.

ప్రాసిక్యూషన్ ఉదహరించిన సాక్షులలో డాక్టరు బి. రామకృష్ణారావు, వి. పి. మీజన్, మాజీ ఆంధ్ర అకౌంటెంటు జనరల్ శ్రీ ఆర్. యస్. భట్కర్, షేరు బ్రోకరు రంగేల్లాల్ (బొంబాయి) వున్నారు.

నేరస్థులిద్దరు జామీనుమీద విడుదలై వున్నారు.

పాక్-అమెరికా మైత్రికి తిరిగి ప్రాణప్రతిష్ఠ

శ్రీ బాల్ కృషి ఫలించినందుకు భుట్టో హర్షం: భారత్ విషయమై చర్చ జరిగినట్లు వెల్లడి

రావల్పిండి, సెప్టెంబర్ 6:

అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ జార్జి బాల్‌తో ఇంతకుముందే పూర్తి అయిన చర్చలవల్ల పాకిస్తాన్-అమెరికా సత్సంబంధాలు బెడిసిపోవడం నివారణ కాగలదని పాకిస్తాన్ విదేశాంగమంత్రి జుల్ఫీ. ఏ భుట్టో గతరాత్రి ఇక్కడ పేర్కొన్నారు.

ఈ విషయంలో అమెరికా అనుసరిస్తున్న విధానంపై పాకిస్తాన్ దృక్పథాన్ని శ్రీ బాల్ పరిశీలన కుణ్ణంగా అవగాహన చేసుకోగలరని, తత్ఫలితంగా సత్సంబంధాలు కొన్నిరాగలవని తాను భావిస్తున్నట్లుకూడా శ్రీ భుట్టో తెలియజేశారు.

ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకొన్నందువల్ల సత్ఫలితాలు ఆశించడం సహజమే, అంతేగాక బాల్‌తో సంభాషణలవల్ల పాకిస్తాన్-అమెరికా సంబంధాలు సరిగ్గా అగిపోగలదని అనుకొంటున్నానని విలేకరులతో చెప్పి బాల్ కృషి ఫలించడం అమితానందదాయకమన్నారు.

శ్రీ బాల్ వాషింగ్టన్ వెళ్ళి, పాక్ నాయకులతో చర్చ సరళిని నివేదించిన మీదట ఢాకా విమానాశ్రయ విస్తరణకు ఆర్థిక సహాయ సమస్యను అమెరికా పునఃపరిశీలించగలదని అభిజ్ఞవర్గాలు ఇంతకుముందు వెల్లడించినవి.

భారత్-పాకిస్తాన్ సంబంధాలు

భారత్ - పాకిస్తాన్ సంబంధాలు గురించి కూడా స్వేచ్ఛగా విస్తృతంగా చర్చించామని

కీలర్ అరెస్టు: తప్పుడు సాక్ష్యం ఇచ్చిన నేరం

లండన్, సెప్టెంబరు 6:

బ్రిటన్‌ను కదలించి ప్రపంచ ప్రజల దృష్టిని ఆకర్షించిన ప్రొఫ్యూమో వ్యవహారంలో కీలకపాత్ర ధరించిన క్రిస్టీన్ కీలర్‌ను పోలీసులు గతరాత్రి "తప్పుడు సాక్ష్యం ఇచ్చి, న్యాయనిర్ణయ విధానానికి ఆటంకం," కలిగించిన నేరానికి అరెస్టుచేశారు.

ఇవాళ ఆమెను మరో ఇద్దరిని అదే నేరానికి కోర్టులో హాజరుపరుస్తారు. మిగతా ఇద్దరిలో ఒకరు కుమారి పాలా హామిల్టన్ మార్షల్ రెండవవారు శ్రీమతి ఆలిస్ బుకర్. కీలర్ తరఫున ఇద్దరు డిటెక్టివ్‌లు వచ్చి ఆమెను మేటిలెబోన్ లేస్‌పోలీసు స్టేషన్ కుతీసుకెళ్ళారు. ఈ ముగ్గురినీ అరెస్టు చేసేందుకు ముందుగా వారంటు జారీ అయాయి.

చైనా-రష్యా సరిహద్దు తగాదాల ప్రజ్వలన

రష్యన్ నాయకులపై పెకింగ్ పత్రికల ఆరోపణ: మాస్కోచే "వేలాది సింకియాంగ్ పౌరులనిర్బంధం"

పెకింగ్, సెప్టెంబరు 6:

సోవియట్ కమ్యూనిస్టు నాయకులు చైనా - సోవియట్ సరిహద్దుల్లో తగాదాలు రెచ్చగొడుతున్నారని రెండు చైనా కమ్యూనిస్టు పత్రికలు ఆరోపించాయి.

'పీపుల్స్ డెయిలీ' రెడ్‌ఫ్లాగ్—ఈ రెండు పత్రికల సంపాదకీయ సిబ్బంది సమష్టిగా తయారుచేసిన ఈ ఆరోపణను నవచైనా వార్తా సంస్థగూడా ఉదహరించింది. ఇవి రెండూ చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్రపరిపాలక సంస్థకు చెందిన పత్రికలు. ఈ సరిహద్దు తగాదా వివరాలను వేటినీ ఈ పత్రికలు పేర్కొనలేదు.

చైనా—సోవియట్ విభేదాలపై వ్యాఖ్యానిస్తూ పరంపరగా ప్రకటించబడుతున్న వ్యాసాలలో యిది మొదటిదిగా అభివర్ణించబడ్డది.

ఉభయ కమ్యూనిస్టుపార్టీల మధ్యగల ఈ విభేదాలను మరింత విస్తరింపచేయటానికి సోవియట్‌నాయకులు పెక్కుచర్యలు తీసుకున్నారని దీర్ఘంగాఉన్న ఈ వ్యాసం ఆరోపించింది. ఈ నాయకులు, చైనా-సోవియట్ సరిహద్దుల్లో తగాదాలు రెచ్చగొడుతున్నారనే ఆరోపణగూడా యిందులో ఉంది.

సోవియట్‌నాయకులు, చైనా — సోవియట్ సంబంధాలను తెగేదాకా లాగుతున్నారని ఈ విభేదాలను ముందెన్నడూ లేనంత విషమస్థితికి తీసుకొనివెళ్ళారని ఈ వ్యాసం పేర్కొన్నది.

1956 నాటి హంగరీ తిరుగుబాటు సమయంలో రష్యన్లు కొంతకాలం, సమాధాన పంథాను అనుసరించదలచి సోషలిస్టు హంగరీని విస్తృతవ్యతిరేకశక్తులకు విడిచిపెట్టజూచారని గూడా యీ చైనాపత్రికలు వాదించాయి.

"ఆటంబంబు సమయంలో చైనా కమ్యూనిస్టుపార్టీ యీ తప్పువిధానాలను గట్టిగా ప్రతిఘటించి సరిఅయిన సూచనలు చేసి ఉన్నది.

రష్యన్ నాయకులు, యీ సూచనలను అనుసరించినప్పటికీ చైనా పార్టీపట్ల అక్కసుతో ఉన్నతరువాత జరిగిన సంఘటనలు నిరూపించాయి.

అదే తరుణంలో సోవియట్-పోలిష్ సంబంధాలలో తటస్థించిన ఒక సంఘటనలో గూడా సోవియట్‌పార్టీ తనది అగ్రరాజ్యమనే ధోరణి ప్రదర్శించింది. అది తప్పుగంగలి." అని చైనా కమ్యూనిస్టుపార్టీకి చెందిన యీ రెండు పత్రికలు వ్రాశాయి.

1960 లో బుఖారెస్టులో జరిగిన రుమేనియన్ కమ్యూనిస్టు పార్టీ సమావేశంలో చైనా కమ్యూనిస్టుపార్టీపై హఠాత్తుగా పెద్దపెట్టున తీసిన దాడికి శ్రీ క్రుశ్చేవ్ నాయకత్వం సహించాలని యీ వ్యాసం తెలిపింది.

ఆ సమావేశానికి హాజరైనచైనా ప్రతినిధులు, ప్రకటన పత్రంమీద సంతకంచేశారు. కాని కమ్యూనిజం భవిష్యత్తు ఏ ఒక్కవ్యక్తి దృష్టికంటను కర్షణయింపబడదని తెలుసుకొన్న సమావేశానంతరం, ఒక ప్రకటన పత్రాన్ని పంచిపెట్టారు.

1961 లో జరిగిన సోవియట్ పార్టీ మహాసభలో సోవియట్ నాయకులు, అల్బేనియన్ పార్టీ విధానాలను దుర్వ్యాఖ్యబట్టి వచ్చారు చైనా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ చౌ-ఎన్‌లై, శ్రీ క్రుశ్చేవ్‌లో తరువాత జరిపిన సంభాషణలో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంయొక్క దోషాలను నిర్మొహమాటంగా విమర్శించారు.

అయితే శ్రీ క్రుశ్చేవ్ ఈ విమర్శను సరిపోను త్రోసిపుచ్చి, మా పంథాలో మేము పోతాము' అన్నారు.

రష్యన్ పార్టీఅన్నా, రష్యన్ ప్రజలన్నా చైనాపార్టీకి ఎప్పుడూ ఆదరాభిమానాలు ఉన్నాయి. వారి విజయాలను ఎప్పుడూ హర్షిస్తూఉంటుంది. అయితే నాయకత్వం యొక్క లోపాలనుగురించి విచారిస్తున్నది.

సోవియట్ నాయకత్వం, తన లోపాలను సవరించుకొని, మార్క్సిజమ్ లెనినిజమ్ పంథాకు రావలసినదిగా మరొకసారి విజ్ఞప్తిచేస్తున్నది. అని యీ చైనా పార్టీపత్రికలు యీ వ్యాసంలో పేర్కొన్నాయి.

ఈ వ్యాసం, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ జులై 14న వ్రాసిన బహిరంగలేఖకు వ్యాఖ్యానంగా అభివర్ణించబడ్డది.

ఈ సోవియట్ బహిరంగలేఖ, రష్యన్‌వార్తా పత్రికల్లో ప్రచురించబడినతరువాత, చైనాను విమర్శిస్తూ దాదాపు 300 వ్యాసాలు జారీ చేయబడ్డాయని యీ పెకింగ్ పత్రికలు తెలియజేశాయి.

"వేలాది సింకియాంగ్ పౌరుల నిర్బంధం"

పెకింగ్, సెప్టెంబర్ 6 : అనేకవేలమంది సింకియాంగ్ పౌరులను సరిహద్దు ఉల్లంఘించేటట్లు నిర్బంధించి, వారిని తిరిగి అప్పగించటానికి రష్యా నిరాకరిస్తున్నట్లు చైనా, సోవియట్ కమ్యూనిస్టువాయకులను నేడు గట్టిగా దుయ్యబట్టింది.

1962 ఏప్రిల్, మే మాసాల్లో చైనా సింకియాంగ్ ప్రాంతంలో పెద్దపెట్టున నిర్దోహచర్యలు కొనసాగించటానికి సోవియట్ నాయకులు, తమ పత్రికలను, సిబ్బందిని వినియోగించారని, తెలుపుతూ 'చైనా పార్టీపత్రికలు 'పీపుల్స్‌డెయిలీ' 'రెడ్‌ఫ్లాగ్'లు నేడొక వ్యాసం ప్రకటించాయి.

ఎన్ని ఆధిక్యేషణలు తెలిపినప్పటికీ, ఆ చైనీయులను తిప్ప పంపటానికి సోవియట్ ప్రభుత్వం నిరాకరించిందనీ, యీనాటికీ యీసమస్య ఆ పరిష్కృతంగానే ఉన్నదని యీ వ్యాసం పేర్కొన్నది.

చైనాపంథాపై ఇజ్వెస్టియా విమర్శ

మాస్కో, సెప్టెంబరు 6 : విశ్వవ్యాప్తం జయప్రదం కావటానికి అర్హికపోటీకంటె, "వెలుపలినుంచి బలవంతంగా విధించబడే యుద్ధమే" ముఖ్యమైనదిగా చైనా విశ్వసిస్తున్నదని సోవియట్ ప్రభుత్వవార్తాపత్రిక ఇజ్వెస్టియా పేర్కొన్నది.

పెటు బడిదారీ విధానంతో, సాగించే అర్హికపోటీలో సామ్యవాదం జయప్రదంకావటంపై చైనానాయకులకు విశ్వాసం లేనందువల్ల వారు యీ సంథా త్రోక్కారని యీ సోవియట్ పత్రిక విమర్శించింది.

చైనా అభిప్రాయంలో, రష్యన్లు, చింకి పాతబట్టలవిమ్రా, ఏ పాకశాలాలేని యిళ్లలో పడుకుంటూ, ఆర్థాన్నపానాలతో జీవయాత్రపొగిట్టూ, ప్రపంచ విప్లవాన్నిగురించి, అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని గురించి తెంపు లేకుండా నినాదాలు చేస్తేనేవారు "నిజమైన విప్లవవాదులు" అవుతారని 'ఇజ్వెస్టియా' తెలిపింది.

అణ్వస్త్రపరీక్షల నిషేధంపై చైనా వైఖరి: ఎహ్రెన్‌బర్గ్ విమర్శ

మాస్కో, సెప్టెంబరు 6: అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒడంబడికపట్ల చైనా ప్రదర్శించిన దౌర్జన్య వైఖరి కోట్లకొలది ప్రజలకు ఆశ్చర్యం కలిగించిందని సుప్రసిద్ధ సోవియట్ పత్రికా రచయిత, గ్రంథకర్త అయిన శ్రీ ఇల్యా ఎహ్రెన్‌బర్గ్ 'ప్రవదా'లో వ్రాశారు.

అయితే చైనా చర్య, ప్రపంచశాంతి నుండలి సభ్యులకు, అంతనిస్సహాయం కలిగించలేదని అయన తెలిపారు.

"వారి ఆలోచనలు దుష్టమైనవి. అణ్వస్త్ర సంగ్రామంలో, తాము ప్రేక్షకులుగా నిలిచి ఉండాలని వారి ఆశయం" అన్నారు.

ప్రపంచఫెడరలిస్టుల మహానభలో ప్రసంగిస్తున్నబ్రిటిష్‌మాజీప్రధాని అట్లీ ; వెనకనే ప్రధానినెహ్రూ వున్నారు.

మోటారు మాన్యుయల్

మెకానికల్ భాగము రు. 6, ఎలెక్ట్రికల్ భాగము రు. 6, స్టీమ్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5, ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5, మెకానిక్స్ గైడ్ రు. 5. అన్నిటికు తెలుగు పుస్తకములు. కోట యజ్ఞరాజుశర్మ, ఎం.ఇ., చింతగుంట పాలెం, బందరు పోస్టు. (కృష్ణాజిల్లా)

కావలెను

ది సాలకొల్లు కో ఆపరేటివ్ అగ్రికల్చర్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్ (పంచదార ఫ్యాక్టరీ) పశ్చిమగోదావరిజిల్లా వారికే రు దిగువ వివరించిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

కావలసిన పోస్టులు

I మేన్యుఫాక్చరింగు సెక్షను
1 మేన్యుఫాక్చరింగు కెమిస్టు — 1
2 లేబరేటరి కెమిస్టులు — 3
3 పాన్‌మెన్ — 1
4 అసిస్టెంటు పాన్‌మెన్ — 1
5 నీళ్ళు ఫిల్టర్ ఆపరేటర్లు — 3
6 నళ్ళిపేషనుమేటు — 1
7 డార్క్‌కాంపార్టుమేటు — 3
8 సంఖర్ స్టాప్ నర్కర్లు — 3
9 సెంట్రిఫ్యూగల్ ఆపరేటర్లు — 10

II ఎలక్ట్రికల్ సెక్షను :
10 సూపరువైజరు — 1
11 ఎలక్ట్రీషియన్లు — 2

III మెకానికల్ సెక్షను :
12 షిఫ్టు ఇంజనీరు — 1
13 వర్క్‌షాపు ఫోర్‌మెన్ — 1
14 మిల్లు ఇంజను డ్రైవర్లు — 2
15 బాయిలర్ అట్టెండరు — 2
16 ఫైర్‌మెన్ — 4
17 కలాసీస్ — 2
18 జనరల్ ఫిట్టర్లు — 2
19 టర్నరు — 1
20 బాయిలర్ అటెండెంట్ — 3

అనుభవము :-సుగర్ ఫ్యాక్టరీలలో తగిన అనుభవము కలిగియున్నవారే దరఖాస్తులు పంపవలెను. సర్టిఫికెట్లు, యోగ్యతావివరములు యొక్క నకళ్ళను దరఖాస్తులకు జతపర్చి ఈ క్రింది వివరములతో ది 15-9-63 లోగా పంపవలెను. (1) పేరు మరియు చిరునామా (2) ఉద్యోగంపేరు (3) వయస్సు (4) విద్యార్హతలు (5) అనుభవము (6) ప్రస్తుత జీతము (7) కోరబడు జీతము.

ఇంటర్వ్యూకు పిలువబడు దరఖాస్తుదారులకు రాకపోకలకు దగ్గర దారిని మూడవ క్లాసు రైల్వేచార్జీలు ఇవ్వబడును. ఉద్యోగములో ఉన్న దరఖాస్తుదారులు వారి వారి డిపార్టుమెంట్ల ద్వారా దరఖాస్తులు పంపుకొనవలెను.

అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి,
సాలకొల్లు 31-8-63 — ఎం. ఎల్. ఎ. ప్రెసిడెంటు

మద్రాసు వార్తలు

ఆంధ్రసారస్వత సమితి ప్రారంభం

మద్రాసు, సెప్టెంబరు 4 : పెద్దబజార్ పురపాలక సంఘ టౌనోన్నత పాఠశాలలో ఆగస్టు 29 వ నాడు త్యాగరాయ కళాశాలాంధ్ర శాఖాధ్యక్షులు శ్రీ చిట్టా భావనారాయణ గారి యాధ్యక్షతను ఆంధ్రసారస్వత సమితి ప్రారంభోత్సవము జరిగింది. భావనారాయణ గారు మాట్లాడుతూ మనిషిలోని విద్యతో బాటు లలితకళలలో గూడ ప్రావీణ్యము సంపాదించవలెనని ముద్రోపదేశించారు. ప్రభాకర్ విద్యార్థి కుమారి సి. హెచ్. డేనియల్ గారు స్వాగతము చెప్పారు. తెలుగుపండితులు శ్రీ సి. శ్రీనివాసులు నాయుడుగారు వందనసమర్పణము చేశారు. బాలురిచేత గీతముతో సమావేశము సమాప్తమైనది.

వచ్చే ఏడాదినుండి ఉచితంగా సెకండరీవిద్య

మద్రాసు, సెప్టెంబర్ 5 : వచ్చే విద్యాసంవత్సరం నుండి విద్యార్థులందరికీ ఉచితముగా ఎస్. ఎస్. యల్. సి. వరకు విద్య నేర్పాలని ప్రభుత్వము నిర్ణయించినట్లు విద్యామంత్రి శ్రీ యం. భక్తవత్సలం నేడు చెప్పారు. సమస్త ఉచిత విద్యాసౌకర్యముల్ కింద సుమారు 85% విద్యార్థులు వచ్చారు. మిగిలిన 15%కు కూడా ఈ సౌకర్యమును విస్తరింప జేయు వలసియుంది.

ఆస్తిపన్ను హెచ్చింపు

మద్రాసు, సెప్టెంబర్ 5: మద్రాసు నగరంలో భూములు, భవనాలు మొదలైనవానిమీద ఆస్తిపన్నును అక్టోబరు 1 నుండి హెచ్చించనున్నారు. వార్షికవిలువ రు 7 వేలు దాటినప్పుడు 20% పన్నులు చేస్తున్నారు.

ప్రకటన

ఫతే మైదాన్ రాఫిల్ డ్రా తేది

తేదీ 20 సెప్టెంబరు 1963

సాయంత్రం 5 గంటలకు

ఫతే మైదాన్ గ్రౌండ్స్, హైద్రాబాద్ నందు జరుపబడును.

ఎం. ఎస్. అబ్బాసి,
అసిస్టెంటు సెక్రటరీ, ఎ.పి.ఎస్.పి. రాఫిల్ కమిటీ, హైద్రాబాద్-1. (ఎ.పి.)

SCI

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : స్టీల్ స్ట్రీట్ హౌస్, 4 వలంటయిన్స్, దిన్‌షానావాలా, బొంబాయి-1.

మద్రాసు-నాగపట్నం/స్టీమర్స్

t.s.s. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'

తేది 9-9-63 మద్రాసు నుండియు, తేది 10-9-63 నాగపట్నం నుండియు సైనోక బయలుదేరిపోవును. మద్రాసులో నౌక యెక్కి యేర్పాట్లు ఉ. 11 గంటలకు నార్తు వ్వేయందు ప్రారంభమగును. నౌక సా॥ 4 గంటలకు రేవు వదులును. ఆదివారం మద్రాసులో మ॥ 2 గంటలకు తర్వాత వైద్య పరీక్షకు వోజరగు ప్రయాణీకులు, నౌకలో ఎక్కు లాంఛనములకు ఆలస్యంగా వచ్చినవారగుదురు. కాన ఈ ప్రయాణమునకు అనుమతింపబడరు. ఏజంట్లు :

కే.పి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

[బ్రిటన్‌లో గ్లాస్కో-యూస్టన్ సంచార రైల్వే తపాలా [illegible] వినియోగించిన ఒక కారు బోర్డిమాత్ అనేచోట పోలీసులకు దొరికింది: చేసిన [illegible] దొపిడివార్త ప్రచురించివున్న ఒక పత్రిక ఈ కారులో వున్నాయి. ఈ దోపిడిలో [illegible] లాంటి మూడుకార్లు పోలీసులు పట్టుకున్నా[illegible] —యు. పి. ఐ.]

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, సెప్టెంబర్ 4 : ప్రణాళిక, పంచాయతీరాజ్ శాఖల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి సెప్టెంబరు 5 వ తేదీన సికింద్రాబాదునుంచి జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో బయల దేరి ఢిల్లీవెళ్తారు. అక్కడ గ్రామీణ స్వచ్ఛంద సేవకదళం, రక్షణ శ్రామికబ్యాంకు సమావేశంలో పాల్గొని సెప్టెంబరు 11 వతేదీ ఉదయం హైద్రాబాదుకు తిరిగివస్తారు.

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు సెప్టెంబరు 7 వ తేదీన ఉదయం 8 గంటలకు బయలుదేరి నిజామాబాదు వెళ్తారు. అక్కడ గిరిరాజ్ ప్రభుత్వ ఆర్ట్సుకళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేసి అదేరోజు రాత్రి 7 గంటలకు రాజధానికి తిరిగివస్తారు.

విద్యుచ్ఛక్తి, సేద్యపునీటి వనరుల శాఖా మంత్రి శ్రీ ఏ. సి; సుబ్బారెడ్డి సెప్టెంబరు 4 వ తేదీన విమానంలో ఢిల్లీకి వెళ్తారు. సెప్టెంబరు 9 వ తేదీ ఆయన రాజధానికి తిరిగి వస్తారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం, సెప్టెంబరు 8

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని : (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 అమరవాణి (విజయవాడనుండి రిలే) 7-45 షేక్ దావూద్ : తబ్లా 8-15 దేశభక్తిపాటలు ఎస్. గోవిందాచారి, బృందం 8-30 మధుకర్ సెన్సేషనల్ తుమ్రీ 8-45 పిల్లలకు పాటలు 9-00 బిచ్చగాళ్ళమే 9-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగస్థల స్త్రీల కార్యక్రమం 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన, ప్రాదేశిక సుగం సంగీత్ 2-10 ఉ.వా. 2-20 బాలినోదం పిల్లల కార్యక్రమము 3-00 కాన్‌స్టేబిల్ కూతురు రేడియో సంక్షిప్త శబ్దచిత్రం 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 వస్తుతాంశం 6-20 నగరవాణి: నగరంలోని శ్రోతలకు 7-15 మెహఫిల్-ఇ-షేర్: స్త్రీయుపరిత (ఉర్దూ) 7-30 (ఉర్దూ) ప్రసంగము 7-45 బిలే 8-00 చిత్రసీమ 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-45 షేక్‌దావూద్ తబ్లా 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ. వా. 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప

(2521 మీ. 89.42 మీ.)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(49 02 మీటర్లు)

8-00 ఎ వలె 8-30 షేక్ హుస్సేన్ పాపాబ్ క్లారినెట్ 9-30 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వలె 2-10 ఎస్. ఎస్. సుబ్బులక్ష్మి 2-20 ఎ వలె 4-00 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 వాద్యగోష్ఠి : నిలయ విద్యాయలు 8-00 ఎ వలె 8-45 లలిత సంగీతం నిలయ విద్యాయలు 8-55 ఎ వలె 9-15 భారతదేశం చైనాభూతం 9-25 విరాను సంగీతం 9-30 ఎ వలె 9-45 వంగీతామృతం టి. కె. రంగాచారి 10-30 ఎ వలె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని : శంకరాచార్యుల శివపంచాక్షరీ నక్షత్రమాల 6-55 సూక్తి ముక్తావళి 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమము 7-45 త్యాగరాజకృతి సమాన్నాయం: 8-15 దేశభక్తిగీతాలు 8-30 పాలెట్లి పిల్లల కార్యక్రమము 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కోకా సత్యవతి 1-00 రంగస్థల స్త్రీల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. 3-00 కానిస్టేబుల్ కూతురు రేడియో సంక్షిప్త శబ్దచిత్రం (హైదరాబాద్‌నుండి రిలే) 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 (ప్రాం. వా. 6-15 నేటి విశేషం 6-20 (గ్రామస్థుల కార్యక్రమము 7-15 (గ్రామస్థుల కార్యక్రమం 7-30 వాద్యగోష్ఠి : నిలయ విద్యాయలు 8-00 ఎ వలె 8-45 లలిత సంగీతం నిలయ విద్యాయలు 8-55 ఎ వలె 9-15 భారతదేశం చైనాభూతం 9-25 విరాను సంగీతం 9-30 ఎ వలె 9-45 వంగీతామృతం టి. కె. రంగాచారి 10-30 ఎ వలె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 మద్రాసు ఎ వలె 7-15 సంగీతమంజరి 7-30 గేటువాద్యం : నిలయ విద్యాంజలి 8-15 ఎ వలె 9-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90 మీ.)

మ॥ 10-45 ఆటవిడుపు పిల్లల కార్యక్రమము 11-30 కళాంగణ మళయాళ కదంబకార్యక్రమం 12-00 హైదరాబాదు కళాంజలి కార్యక్రమం 12-30 పూర్వీకాంతి (తిరుచినాపల్లి నుండి రిలే) 1-00 వాద్యగోష్ఠి 1-40 గీతమంజరి 2-00 మధురంగీతం 2-10 పాపులర్ 3-00 తిరుచ్చి ఎ వలె 4-00 ప్రసార సమాప్తి.

(211.3, 60 98. మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు 6-30 కార్యక్రమ వివరణ 6-35 శ్రోతలకోరిన పాటలు 7-15 వాద్యసంగీతం 7-30 కొట్టుమురిసె-టూనకం 7-45 దుబాష్‌వీడు 8-30 దొరస్వామి అయ్యంగార్, వీణ 8 55 నేటి ముఖ్యాంశాలు 9-15 భా. ఎడేశము - చైనా భూతము 9-30 ఆంగ్ల ప్రసారము 9-45 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసార సమాప్తి. జనగణమన.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, సెప్టెంబర్ 6: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజి, హైదరాబాదు.

వరంగల్ సూపర్‌ఫైన్

1. సున్నబియ్యం	64/80
2. బొడ్డుబియ్యం	50/54
3. అక్కుళ్ళుబియ్యం	54/62
4. నంబరు 19 బియ్యం	54/00
5. గొట్టిబియ్యం	50.25
6. నెం. 24 బియ్యం	
7. ఎస్. కె. కే. బియ్యం	
8. కునుము బియ్యం	
9. కె. 12 బియ్యం	64/66
11. తెల్ల జొన్నలు	39/44
12. చాప్తి జొన్నలు	28/37
13. పచ్చ జొన్నలు	32/34
14. పసుపు	140/146
15. కందులు	59/66
16. ఎర్రకందులు	52/62
17. పెసలు	34,50/40.75
18. మినుములు	58/65
20. శనగలు	44/47.05
21. ఉలవలు	29/30
22. వెల్లముడి	115/122
23. మిర్చి	240/270
24. చింతపండు	35/75
25. ఉల్లిగడ్డ	26/30.37
26. గోధుమలు	62/65
28. కుక్క గోధుమలు	52/53
29. కుసుమలు	46/50
30. నువ్వులు	85/100
31. ఇలాతి వలుకు చిన్నవి	85/92
32. ఇలాతి వప్పు పెద్దది	108/116
33. ఆముదాలు	56/59.75
34. వత్తి గింజలు	35/36
35. నూనె	20 50
36. పెద్ద కందిపప్పు	88/90
37. చిన్న కందిపప్పు	80/83
38. పెసరపప్పు	86/89
39. శనగ పప్పు	58/59
40. సీన శనగ పప్పు	54/58
41. మినపప్పు	74/75
42. లంక పప్పు	48/49
43. ధనియాలు	55/65

వెండిమార్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 6: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబజార్, హైదరాబాదు, జస్ నంబరు 4890.

1. వెండి కిలోగ్రాము రు. 230-00
2. వెండి 10 గ్రాములు రు. 2-35

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 6:

వెండి కిలోగ్రాం	రు. 235.00
వెండి (పిల్లలధర) (10 గ్రాములకు)	2.40

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా

(100 కిలోగ్రాములు) రెడి	రు 190.00

వేరుశెనగ పిండి

(72 కిలోగ్రాముల బస్తా)	రు. 31.50

ఆముదం

(100 కిలో గ్రాం)

తిరువణ్ణామలై	రు. 143

వేరుశెనగ కాయలు

(మేలురకం పంట 80 కిలోగ్రాం)

బోల్డు	82-00
సుపీరియర్	84-00
తీతకాయపు పంట	80-00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

క్విలన్ డుం. యస్.	రు. 52-50
ఆలాన్	రు. 51.25
రాజా	రు. 51.25

న్యూయార్క్ పత్తిమార్కెట్

న్యూయార్కు, సెప్టెంబర్5: అక్టోబరు నాయిదు ధరలు సెంటు ఇలా వున్నవి :

ప్రారంభం ధర	33.50
ముగింపు ధర	33.54

ఎమర్సన్‌పై అమెరికను ఫ్రోలింగ్ గెలుపు: 3-1 సెట్లు

ఏడేళ్ళ ఆస్ట్రేలియా ఆధిపత్యానికి స్వస్తి

ఫారెస్ట్‌హిల్స్, (న్యూయార్క్) సెప్టెంబర్ 5: నిన్న నిక్కడ అమెరికా లాన్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్ నాల్గవరౌండ్ మ్యాచీలో ఆస్ట్రేలియా ప్రముఖ ఆటగాడు రాయ్ ఎమర్సన్ అమెరికను ఫ్రోలింగ్ 6-4, 4-6, 9-7 6-2 గేముల లో ఓడించి టెన్నిస్ వర్గాలలో విభ్రాంతి కలిగించారు.

అమెరికా టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌ను ఆస్ట్రేలియనులు వరుసగా ఏడేళ్ళుగా సాధిస్తున్నారు. నేడు ఎమర్సన్ పోటమితో ఇక ఆ అవకాశం ఈయేడు లేదని తేలిపోయింది. ఏ ఆస్ట్రేలియనూ క్వార్టర్ ఫైనలు చేరుకోలేదు!

ఫ్రోలింగ్ సరిస్ ఫాటికి ఎమర్సన్ నీరు త్రుడై పోయినా ఇంకకుముందు ఎవ్వరూ ఆడని ఆటస్థంపై ఫ్రోలింగ్-ఎమర్సన్ మాచి జరిగినది. అటస్థలల "సత్ గుల్" ఆటకు అనువైనదని ఎమర్సన్ ఎత్తి పొడిచారు.

కోచ్ (బ్రాజిల్), మెక్సికో (అమెరికా), ఆర్. కె. విల్సన్ (బ్రిటన్), ఆర్. ఒమానా (మెక్సికో), డి. రాల్‌స్టన్ (అమెరికా) క్వార్టర్ ఫైనల్సు చేరుకొన్నారు.

క్రింటిటి విలియమ్స్ పోటీలో కృష్ణన్‌ను ఎమర్సన్ వోడించిన విషయం పాఠకులకు విదితమే.

విద్యార్థిసంఘం టోర్నమెంటు

రాజధానిలో సన్నాహాలు

హైదరాబాద్, సెప్టెంబర్ [illegible] విద్యార్థి సంఘం ఆధ్వర్యాన డా॥ ఎస్. స్టూడెంట్స్ యూనియన్ ఫెస్టివల్ కమిటీ సెప్టెంబరు రెండవవారంలో [illegible] మెంటులు నిర్వహించబోతున్నది. [illegible] కమిటీ అధ్యక్షులుగా వ్యవహరించనున్న విశాలాంధ్ర రాజధాని మేయర్ శ్రీ బకాసిలాల్‌గుప్త అంగీకరించారు.

భారత హాకీజట్టు యుక్తులు

ధ్యాన్‌చంద్ వెళ్లడి

బొంబాయి, సెప్టెంబర్ 5: 18 మంది సభ్యులుకల భారత హాకీజట్టు నేడిక్కడనుంచి ఎయిర్ ఇండియా విమానంలో నైరోబీకి బయలుదేరి వెళ్ళారు. వీరు సెప్టెంబర్ 28 వ తేదీనుంచి లాయిన్స్‌లో జరిగే అంతర్జాతీయ హాకీ టోర్నమెంటులో పాల్గొంటారు. లాయిన్స్ చేతిలో కొన్ని ఎగ్జిబిషన్ మాచీలలో పాల్గొంటారు.

జట్టువెంట శిక్షకులు ధ్యాన్‌చంద్ కూడా వెళ్ళారు. ఆయన అంతకుముందు విదేశాలలో మర్యాదపూర్వకమైన ఈపరి భారత ఆటగాళ్ళు ప్రత్యక్షధాటీ ఎత్తుగడను అవలంబిస్తారన్నారు.

ఈ కొత్త వ్యూహాన్ని ఆయన వివరిస్తూ వింగర్లు బంతితోనుకొని ముందు ప్రోగమిస్తారని, గోలువద్దకు పంటకు కొద్దికొద్దిదూరాలకు హఠాత్తుగా శరవేగంతో బంతి పంపుతారని అన్నారు.

ఆటగాళ్ళ పరిచయం

భారతజట్టు సభ్యుల సంక్షిప్తపరిచయం : ఆర్. ఏ. క్రిస్టీ-మైదు 6-25. గోల్‌కీపర్. జకార్తా గేమ్స్‌కు స్టాండ్‌బైగావున్నారు.

శంకర్‌లక్ష్మణ్ సాయుధబలాలు-35 గోల్‌కీపర్ మెల్బోర్న్, రోమ్ ఒలింపిక్స్‌లో నటోకియో, జకార్తా ఆసియా క్రీడల్లో [illegible] లోనూ భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. [illegible] శనివారం నైరోబీకు వెళ్ళును.

గురుబక్స్‌సింగ్-బెంగాల్-28 - రైట్ ఫుల్‌బ్యాక్‌గా అర్హతియుడు. పొడగరి కళ్ల జోడు పెట్టుకొని ఆడుతారు. 1961 లో భారతజట్టు నాయకుడుగా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో పర్యటించారు. ఇప్పుడు రెండవ వైస్‌కెప్టెన్.

ధరమ్‌సింగ్: పంజాబ్ 26 లెఫ్ట్ ఫుల్‌బ్యాక్. నటరాజన్-మద్రాసు-24 లెఫ్ట్ ఫుల్ బ్యాక్, టీముకు గునవంతుడైనవాడు.

వి. ఎమ్. దేశముఖ్ సాయుధబలాలు-27 రైట్ హాఫ్‌బ్యాక్ న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, జకార్తా హాకీ పోటీలలో పాల్గొన్నారు.

చరణ్ జీత్‌సింగ్: పంజాబ్-కెప్టెన్ 31. సెంటర్ హాఫ్ అహ్మదాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ హాకీ టోర్నమెంటులో భారత జట్టు నాయకుడు. రోమ్ ఒలింపిక్స్‌లో పాల్గొన్నారు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ఐరోపా, జకార్తా పోటీలలో పాల్గొన్నారు.

మొహిందర్ లాల్: రైల్వేస్-27. సెంటర్ హాఫ్. లెఫ్ట్ హాఫ్ బ్యాక్‌గాకూడా ఆడగలరు. రోమ్ పోటీలలో పాల్గొన్నారు. తూర్పు ఆఫ్రికాలో పర్యటించారు.

జి. సామంత్-గుజరాత్ - 30 - లెఫ్ట్ హాఫ్ బ్యాక్-రోమ్ పోటీలలో అనుభవం పొందారు.

గుర్మత్‌సింగ్-పంజాబ్- రైట్ హాఫ్‌బ్యాక్ జకార్తా పోటీలలో పాల్గొన్నారు.

బల్బీర్‌సింగ్ (జూనియర్) పంజాబ్-21, భారత రైల్వేజట్టు సభ్యుడు. ఇప్పుడు పంజాబ్ పోలీసుటీములో ఆడుతున్నారు. ఇన్‌సైడ్‌రైట్, వింగర్‌గాకూడా వాడికిపస్తారు.

వి. జె. పీటర్ (సాయుధబలాలు) - ఇన్‌సైడ్‌రైట్ - 26 - టోకియో, రోమ్ పోటీలలో పాల్గొన్నారు.

హర్బీందర్‌సింగ్ - రైల్వేస్ - సెంటర్ ఫార్వర్డ్‌లలో అర్హతీయుడు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలలో పర్యటించారు. 21 సంవత్సరాల యువకుడు.

ఉద్దమ్‌సింగ్-పంజాబ్-35 అందరిలోకి వయసుభాన్నవారు. ఎత్తుగడలో దిట్ట పెప్పెల్లకీ. మెల్బోర్న్, రోమ్ ఒలింపిక్స్‌లో పాల్గొన్నారు. టోకియో ఆసియాపోటీలలో పాల్గొన్నారు. తూర్పు ఆఫ్రికాలో పర్యటించిన భారతజట్టు నాయకుడు ఐరోపాలోకూడా పర్యటించారు. ఇన్‌సైడ్‌లెఫ్ట్ స్థానానికి ఘటికులు.

ధర్మసింగ్ - పంజాబ్-35 తూర్పు ఆఫ్రికా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలలో పర్యటించారు. బాల్‌సైడ్ లెఫ్ట్‌గా గణుతికెక్కారు.

బందుపాటిల్ : పాయుధబలాలు : 27-35 సైడ్‌లెఫ్ట్, రోమ్ ఒలింపిక్స్‌లో పాల్గొన్నారు.

ఆలీ పర్యూద్-ఉత్తరప్రదేశ్-21. బాల్‌సైడ్ లెఫ్ట్‌గా అడతారు. ఇదే తొలి విదేశ పర్యటన.

గొప్ప ఫార్వర్డ్. హర్బీందర్‌కు "కుడి భుజము" అయిన గురుబక్స్ సింగ్‌ను తీసుకోకుండా బల్బీర్ సింగ్‌ను తీసుకొనడం ఆశ్చర్యకరం.

ఈ జట్టు భారత్‌కు హాకీలో పూర్వప్రాభవాన్ని తప్పకసాధించగలదని శిక్షకుడు మాత్రం లక్నోలో అన్నారు.

గుంటూరులో టేబుల్ టెన్నిస్ పోటీలు

గుంటూరు, సెప్టెంబర్ 6 : గుంటూరు రిక్రియేషన్ క్లబ్ వార్షికపోటీలు సెప్టెంబరు 29 వ తేదీనుంచి అక్టోబర్ రెండవతేదీవరకు జరుగుతాయి.

[illegible] 22 వ తేదీతో దాటిపోతుంది. ఇతర వివరాలు క్రీడలు మావద్ద ఉంచినట్లు శ్రీలు. రత్నయ్య, కోశాధికారి, గుంటూరు రిక్రియేషన్ క్లబ్, మూడవలైన్ అరండల్‌పేట, గుంటూరు-2.

UNION PUBLIC SERVICE COMMISSION

ADVERTISEMENT NO. 26.

APPLICATIONS are invited for the undermentioned posts from Indian citizens; subjects of Sikkim and persons of Indian Origin migrated from Pakistan with intention of permanently settling in India, subjects of Bhutan, subjects of Nepal and Tibetans who came over to India before 1.1.1962 with intention of permanently settling in India subject to issue of certificate of eligibility in their favour. Age as on 1-1-1963 must be within the prescribed limits. Age limits relaxable for Govt. servants except where otherwise specified. Upper age limits relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from Pakistan. No relaxation for others, save in exceptional circumstances, and will in no case be relaxed beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 9" x 4" indicating therein name of post for which forms are required. Closing date of receipt of applications with treasury receipt or crossed Indian Postal Order for Rs. 7.50 nP. (Rs. 1.87 nP. for Scheduled Castes and Scheduled Tribes) 7th October, 1963 (21st October, 1963 for applicants from abroad) in respect of Part 'A'; and 30th September, 1963 (14th October, 1963 for applicants from abroad) in respect of Part 'B'. Commission may remit genuinely indigent and bonafide displaced person's fee. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local India Embassy. If required candidates must appear for personal interview.

PART 'A'

1. Two Senior Architects in the Military Engineer Service, Ministry of Defence: Posts temporary but likely to continue. One post reserved for Scheduled Castes and the other reserved for Scheduled Tribes candidates if such suitable candidates available; otherwise treated as unreserved. Pay: Rs. 1300—60—1600 (likely to be revised to Rs. 1300—60—1600—100—1800). Higher initial pay to specially qualified and experienced candidates. Age: Between 35 years and 45 years. Qualifications: Essential: (i) ARIBA or equivalent qualifications or Degree in Architecture or G D. Arch. of JJ School of Arts or National Diploma in Architecture of the All India Council for Technical Education; (ii) About 10 years' training|experience after qualifying in Architects Office; (iii) Experience in designing and supervising. Execution of some large Architectural works.

2. One Seed Development Officer in the Coordinated Scheme for large scale Multiplication of disease-free potatoes at the Central Potato Research Institute, Simla. Post permanent but appointment on temporary basis. Pay: Rs. 400—40—800—50—950. Higher initial pay to specially qualified and experienced candidate. Age: 35 years and below. Qualifications: Essential: (i) M.Sc. in Botany or Agricultural Botany, or Agriculture with specialisation in Agronomy, Plant Breeding and Genetics, or Assoc. IARI in Agronomy|Plant Breeding and Genetics. (ii) About three years' research experience in potatoes, particularly on aspects of cultivation and production of disease-free seed.

3. One post in Category E (Class II) of the Central Health Service. Post temporary but likely to be made permanent. Pay: Rs. 530|- in the scale of Rs. 325—25—500—30—590—EB—30—800 plus non-practising allowance @ 25 per cent of pay subject to a minimum of Rs. 150|- p.m. Private practice of any kind not allowed. Higher initial pay to specially qualified and experienced candidate. Age: 30 years and below. Qualifications: Essential: (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13 (3) of the Act. (ii) A post-graduate qualifications in Anaesthesiology such as F.F.A.R.C.S., R.C.P. & S. (England), D.A., etc. (iii) Two years' experience as House Surgeon or in private practice or in public health.

4. Six Instructors in Anthropology, Tribal Orientation and Study Centres, Ministry of Community Development and Cooperation. Posts temporary but likely to continue. Two posts are reserved for Scheduled Castes candidates and one for Scheduled Tribes candidate if such suitable candidate available; otherwise, all posts treated as unreserved. Pay: Rs. 425—25—500—30—590—EB—30 — 800—EB—30—830—35—900. Higher initial pay to specially qualified and experienced candidates. Age: 35 years and below. Qualifications: Essential: (i) Master's Degree in Anthropology of a recognised University, preferably with specialisation in Social Anthropology. (ii) Experience of research|teaching in Anthropology, and| or of work in tribal areas.

5. One Senior Research Officer, Ministry of External Affairs: Post temporary but likely to continue indefinitely. Pay: Rs. 700—40—1100—50|2—1250. Higher initial pay to specially qualified and experienced candidate. Age: 40 years and below. Qualifications: Essential: (i) At least Second Class Master's or equivalent (Honours) Degree in History or Political Science or International Relations of a recognised University. (ii) Close knowledge of Indo-Pakistan relations with special reference to Kashmir.

6. One Chief Sound Engineer, Films Division, Ministry of Information and Broadcasting. Post permanent. Pay: Rs. 820—40—1100—50|2—1150. Higher initial pay to specially qualified and experienced candidate. Age: 45 years and below. Qualifications: Essential: (i) Degree in Telecommunication Engineering or Sound Engineering; OR M.Sc. (Physics) with Wireless of a recognised University or equivalent qualifications. (ii) About 7 years' experience of sound recording for motion pictures or broadcasting or television.

7. One Assistant Research Officer (Pathology), Poultry Research Division, Indian Veterinary Research Institute, Izatnagar, Ministry of Food & Agriculture: Post temporary but likely to continue. Post reserved for Scheduled Castes|Scheduled Tribes candidate if such suitable candidate is available; otherwise will be treated as unreserved. Pay: Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Higher initial pay to specially qualified and

రైతుకు గిట్టుబాటయే ధర లభింపజేయాలి

లోక్‌సభలో వ్యవసాయ విధానం, ధరల పెరుగుదలపై చర్చలో పలువురి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:

రైతులకు గిట్టుబాటుగా వుండేధరలు ముట్టేటట్లు చూడాలనీ, ధాన్యాదులనుదాచి, అధికలాభాలను ఆర్జించేవారిపై రక్షణ నిబంధనల క్రింద గట్టి చర్యలు తీసుకోవాలని లోక్‌సభలో నేడు పలువురు కోరారు.

ప్రభుత్వ ఆహార విధానాన్ని, ధరల పెరుగుదలను చర్చించాలని స్వతంత్ర సభ్యుడు ఎస్. ఎం. బెనర్జీ నేతృత్వంలో సోషలిస్టు సభ్యుడు యశపాల్ సింగ్ తెచ్చిన ప్రతిపాదనపై సుమారు 5 గంటలపేపు జరిగవలసిన చర్చ నేడు ప్రారంభమైంది.

శ్రీ బెనర్జీ మొదట మాట్లాడుతూ ఆహారధాన్యాల, అదేతర అవసర పదార్థాల ధరలు విపరీతంగా పెరిగినవనీ పెరుగుదలను అరికట్టటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందనీ అన్నారు.

ఆహారధాన్యాల వ్యాపారం ప్రభుత్వమే చేయాలనీ, రేషన్ కంట్రోలు యంత్రాంగంలో అవినీతిని నిర్మూలించాలనీ, ధరల నిర్ణయ వంఘాన్నొకదాన్ని ఏర్పాటుచేయాలనీ ఆయన మాటాడారు.

తర్వాత శ్రీ సింగ్ మాట్లాడుతూ సమస్త వ్యవసాయ విధానం పూర్తిగా మారాలన్నారు. రైతులకు తగు ప్రోత్సాహ ప్రోత్సాహాలు లేనిదే ఉత్పత్తి అధికం అవుతుందని ఆశించరాదన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ తులసీదాస్ జాధవ్ ప్రజల కొరకే, ధరలకూ సంబంధం వుందేటట్లు చూడటానికి ప్రభుత్వం ప్రయత్నించాలన్నారు. ఆహారధాన్యాల దిగుమతికి ఖర్చు పెట్టేబదులు రైతుకు అధిక సౌకర్యాలు కలిగించేందుకు ఎక్కువచేస్తే ఉత్పత్తి ఎన్నో ఇంతలు పెరిగివుండేదని ఆయన అభిప్రాయపడ్డారు.

శ్రీ కమలాధర తివారీ (కాంగ్రెస్) రైతువాడుకునే వస్తువులన్నిటి ధరలు పెరిగినవనీ, కనుక ఆహార ధాన్యాల ధరలను విడో ఒక స్థాయిలో నిలవరించటం తగదనీ అన్నారు.

డాక్టర్ దినేన్ భట్టాచార్య (క-బెంగాల్) ప్రభుత్వం ఎన్నో ప్రకటనలు చేసినప్పటికీ తమ రాష్ట్రంలో వాడకందారుల సహకార విక్రయశాల ఒక్కటికూడా ఏర్పడలేదన్నారు.

శ్రీ జశ్వంత్‌మెహతా (ప్ర. సో. పా-గుజరాత్) ఆహార ధాన్యాల టోకు వ్యాపారం జేమాజవరం కావాలన్నారు. వ్యవసాయ పరపతి పందర్భంలో రిజర్వుబ్యాంకు రేటు 2 శాతమయినప్పటికీ, అది రైతుకు నిజంగేసరికి 9½ శాతం అవుతున్నదన్నారు (పతిరాలూకా సహకార బ్యాంకును నిర్మాటుచేసి, రైతులకు పరపతి సౌకర్యాలు అధికం చేయాలన్నారు.

శ్రీ ఎస్.ఎం.బెనర్జీ తమ ప్రసంగంలో ఇంకా ఇట్లా అన్నారు: వెనుకటి ఆహారమంత్రి ఎస్. కె. పాటిల్ ఎన్నో హామీలు ఇచ్చారు. కాని ఒకటీ నెరవేరలేదు టోకు ధరలకూ చిల్లర ధరలకూ ఎంతో తేడా వుంటుంది. ఉదాహరణకు చక్కెర టోకులో ధర 1 కిలో 1 కి రూ. 1-20. కాని అనేంచోట్ల సరుకు బహు తక్కువగా దొరుకుతోంది. ధర రూ. 1.75 నుంచి రూ. 2.00 వరకూ వుంటోంది. ఈచక్కెర వ్యవహారం ఒక పెద్ద కుంభకోణంగా వుంది. దీనిగురించి దర్యాప్తుజరిపించి పుచ్చుకోండి.

ప్రజలకు నిత్యం కావలసిన వస్తువులధరలు కూడా విపరీతంగా పెరిగాయి. దీపావళి దగ్గర పడుతోంది బట్టలధరలు కూడా మరో పరిలేక ఇరవై శాతంవరకూ హెచ్చుతాయి. రైతులకు రక్షణ ఇవ్వవద్దని నేనటంలేదు. కాని ధరలను ఏదోఒక స్థాయిలో నిలవరించాలనే నా వాదం.

శ్రీ యశ్‌పాల్‌సింగ్ తమ ప్రసంగంలో ఇంకా ఇట్లా అన్నారు: (వస్తుత విధానం రైతులను నాశనం చేస్తోంది చక్కెరధర మణుగు 35 రూపాయలు వున్నప్పుడు రైతుకు మణుగుకు రెండురూపాయలు గిట్టేది. కాని చక్కెరధర ఎంతో ఎక్కువగా వున్న ఇప్పుడు రైతుకు మణుగుకు రు 1.44 మాత్రమే గిడుతోంది. సహకార సంఘాలు అంటూవచ్చాక 20 కోట్ల రూపాయలుఖరీదు చేసే ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గిపోయింది. రైతుకు భూమి తన స్వంతంఅనే భావం కలిగేటట్లు చేయాలి, సహకార సంఘాలపేరిట భూమిని అతనికి దూరంచేయరాదు. స్వాతంత్ర్యం రావటానికి ముందుకంటే ఇప్పుడు రైతులు 17 రెట్లు శిస్తు చెల్లిస్తున్నారు, కనుక వ్యవసాయవిధానం రైతుకు అనుకూలమైన విధంగా మార్పు చెందితేగాని ఆహార సమస్య పరిష్కారంకాదు.

మశూచి నివారణకు కొత్త మందు

లండన్, సెప్టెంబరు 5: మశూచిని నివారించటంలో టీకాలకన్నా బాగా పని చేసే మందును కనిపెట్టినట్టు వైద్య వారపు పత్రిక 'ది లాన్సెట్' నేడు ప్రకటించింది. ఈ మందుతో పరీక్షలు చేసి చూడగా వచ్చిన ఫలితాలు అద్భుతంగా ఉన్నాయని వారు వ్రాసింది.

ఈ మందు పేరు బి. డబ్ల్యు. 33-టి-57. దీని 1957 లో బ్రిటిష్ వైద్య పరిశోధనాశాస్త్రజ్ఞులు పరిశోధించారు.

ఈ ఏడాది ప్రారంభంలో మద్రాసులో మశూచి వ్యాపించినప్పుడు 1000 మందికి పైచిలుకు పై ఈ మందును ప్రయోగించారు. వారిలో ముగ్గురికి మాత్రం మశూచి కొద్దిగావచ్చింది. అందులో యిద్దరు మందును పూర్తి మోతాదులో తీసుకోలేదు

ఈ మందు తీసుకోకుండా టీకాలు వేయించుకున్న ఇంకొందరిలో 78 మందికి వ్యాధి వచ్చింది. అందులో 12 గురికి వ్యాధి చాలా ఎక్కువగా వచ్చింది.

అమెరికా వోమగాలు 16 మ[illegible] శిక్షణ పొందుతున్నారు. అంతరిక్షనౌకమీద ఒకవేళ ఆటంకాలు ప్రాంతాలలో దిగవలసిన పరిస్థితు[illegible] బ్రతకలసినదీ తెలుసుకోడానికి ఈమధ్యనే కెనాల్ ప్రాంతంలో మూడురోజులు "ఆటవిక జీవితం" అను[illegible]లించే మాంసాహారాన్ని (అడవికాయలపై కాల్చినదానిని) వారు రుచి[illegible]తం ఇది. —యు. పి. ఐ.]

పాక్-అమెరికా చర్చలలో పరస్పర సహకారం: బాల్ తిరుగు ప్రయాణం

చైనాతో పాకిస్తాన్ సరిహద్దు సన్నిహితం కావడం లేదని భావన: కాశ్మీర్‌పై కొత్త పరతు

రావల్పిండి, సెప్టెంబర్ 5: పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ అమెరికా అధ్యక్షుడు కెనెడీకి వ్రాసిన లేఖను వెంట తీసుకొని శ్రీ జార్జిబాల్ (అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి) నిన్న మధ్యాహ్న మిక్కడనుంచి విమానంలో లిస్బన్‌కు బయలుదేరి వెళ్ళారు. అచ్చటినుంచి వాషింగ్టన్ వెడతారు.

శ్రీ బాల్ నేటి ఉదయం శ్రీ అయూబ్ ఖాన్‌తో రెండుగంటలసేపు సంభాషించారు.

స్వదేశానికి బయలుదేరి వెళ్ళేముందు శ్రీ బాల్ విలేకరులతో ముచ్చటిస్తూ "పరస్పర మిత్రదేశాలకు అభిప్రాయాలను పరస్పరం బాగా తెలుసుకొన్నాము. పాకిస్తాన్-అమెరికా సంబంధాలగురించి మూడు రోజులపాటు ఇప్పటి నాయకులతో నేను చర్చలు జరిపినప్పుడు సమస్యల లోతులు సుమారు తరచి చూచాము. నాపై పెట్టిన కార్యభారం సంపూర్ణంగా నిర్వహించాననే నా అభిప్రాయం.

పాక్ వైఖరిలో మార్పు

పాకిస్తాన్ చైనాకు సన్నిహితంగా పోవడం లేదనే సంతృప్తి తనకు కలిగినట్లు శ్రీ బాల్ శ్రీ కెనెడీకి నివేదించబోతున్నారని అభిజ్ఞవర్గాలంటున్నవి.

అయూబ్‌తోనేమి, ఇతర నాయకులతోనేమి ఆయన ఎట్టి దాపరికంలేకుండా నిర్మొహమాటంగా సంభాషించారనుకొంటున్నారు.

ఒక వ్రశ్నకు సమాధానమిస్తూ రెండు మిత్ర ప్రభుత్వాలమధ్య సంభాషణలు సాగడానికే తన నిక్కడకు పంపినారు. కాని రాయబారాలు నెరపడం ఉద్దేశమేకాదని విశద పరిచారు. మొత్తానికి సమ్మోదనం, పరస్పరం గ్రహింపు సాధింపబడినవనే చెప్పవలసి వుంటుందన్నారు.

సంభాషణల ధోరణిపై అమెరికా, పాకిస్తాన్ అధికారవర్గాలు మహారహస్యం పాటిస్తున్నారు.

ఎన్నడూలేని రహస్యం ఇప్పుడు వచ్చిందేమిటని ఒక విలేకరి ప్రశ్నించగా "ఏదో ఒక కారణం వుండితీరాలికదా. మీ ప్రభుత్వంలో మీకు నమ్మకం వుండాలి" అని ఉన్నత పాకిస్తాన్ అధికారి అన్నారు.

ప్రతిష్టంభన

పాక్-అమెరికా చర్చలలో మైత్రీపూర్వకమైన ప్రతిష్టంభన ఏర్పడిందని, ఎట్టి నిర్ణయాలు జరగలేదని, ఎవరూ ఎట్టి ప్రతిపాదనలూ చెయ్యలేదని, రాయబారాల ధోరణి కానరాలేదని అభిజ్ఞవర్గాలు తెలియజేసినవి. దారికం లేకుండా చర్చలు జరిగినమీదట ఉభయపక్షాల మధ్య సఖ్యత పెరిగిందనికూడా తెలియజేసినవి.

తిరిగి అమెరికాలో చర్చలు

న్యూయార్కులోకాని, వాషింగ్టన్‌లోకాని అమెరికా పాకిస్తాన్లమధ్య సంభాషణలు కొనసాగగలవు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య ప్రతినిధిసభకు విదేశాంతర్మంత్రి శ్రీ భుట్టో నాయకత్వాన పాకిస్తాన్ ప్రతినిధివర్గం న్యూయార్కుకు బయలుదేరి వెళ్ళినప్పుడే రావల్పిండి చర్చలు పునరుద్ధరించబడవు.

మరికొందరు అమెరికా ప్రతినిధులుకూడా [illegible]కు తరగల అవకాశం కలదంటున్నారు.

పాకిస్తాన్ చైనాలమధ్య ఇటీవల పరస్పరగా ఒడంబడికలు జరిగినప్పటికీ పాకిస్తాన్ పెకింగుకు మరింత సన్నిహితమవుతున్నదని బాల్ అనుకోడంలేదనికూడా అభిజ్ఞవర్గాలు అభిప్రాయపడుతున్నవి.

చైనాతో సరిహద్దులపైన, వర్తక వాణిజ్యాలకు, విమానయానానికి పాకిస్తాన్ చేసుకొన్న ఒడంబడికలు అమెరికాకు నూదిపోట్లవంటివని శ్రీ బాల్ భావించివున్నారు. పాకిస్తాన్ ప్రతినిధులు తమవైఖరిని విశదపరచగా అమెరికాప్రతినిధి అర్థం చేసుకున్నారట.

చైనాతో పాకిస్తాన్ సత్సంబంధాలు పెంపొందించుకోవడం తనకిష్టంలేదని, చైనా పాక్ మధ్య సఖ్యతవృద్ధి పాకిస్తాన్ అమెరికాలఒప్పందాలకు చెడుపు తీసుకొనిరాగలదని శ్రీ బాల్ విశదపరచినారట కూడా.

పాకిస్తాన్ చైనాలమధ్య రక్షణ ఒప్పందాలేవీ వున్నట్లు తోచడంలేదని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

భారత్‌కు అమెరికా ఆయుధాలు సమకూర్చేటప్పుడు పాకిస్తాన్ ఇతరుల సహాయం ఆర్థించకూడదని, చైనాను కోరిందికూడా ఇదే నని అన్నారు.

భారత్‌కు అమెరికా ఆయుధాల సమకూర్చి నిలిపివేస్తే పాకిస్తాన్ అమెరికానుంచి ఆయుధ సహాయాన్ని కొంత తగ్గించుకొనేందుకు సిద్ధమేనని పాక్ ప్రతినిధులు శ్రీ బాల్‌కు చెప్పినారట.

ఆయుధాల సమకూర్చి విషయంలో ఈ పద్ధతి అమెరికా అంగీకరిస్తే కాశ్మీర్ విషయంలో తాము పట్టుదలను తగ్గించగలమనికూడా వారు చెప్పినారట. అయితే వారు కేవలం ప్రచారం కోసం అలా అనినారో, లేక హృదయపూర్వకంగానే చెప్పినారో ఇంకా ఇదమిద్దంగా తెలియలేదు.

ధాన్య సమాన్యతయు అభివృద్ధికి అమెరికా ఆర్థికసహాయం ఇటీవల నిలిపివేయడం ఆకారణచర్యగా పాకిస్తానీ వర్గాలు విమర్శించినవి. శ్రీ బాల్ వాషింగ్టన్‌కు తిరిగి వెళ్ళినమీదట ఆ సమస్య పునఃపరిశీలించబడగలదని వీరు ఆశిస్తున్నారు.

పై పరతులతో కాశ్మీర్‌పై తన పట్టుదలను సడలించడానికి పాకిస్తాన్ సిద్ధంగా వున్నది. కాని సమస్యను పూర్తిగా మూలపడవేయడానికి మటుకు యింకా సిద్ధపడలేదంటున్నారు.

చైనా - పాక్‌ల సరిహద్దుల సర్వే

రావల్పిండి, సెప్టెంబర్ 5: ఇక్కడకు 40 మైళ్ళ దూరంలోవున్న ముర్రేలో 14 రోజులపాటు సరిహద్దు నిర్ణాయక సంఘ సమావేశ జరిగినమీదట చైనా, పాకిస్తాన్ ప్రతినిధులు సరిహద్దు ప్రాంతాన్ని సర్వేచేయడానికి ఉద్దేశించిన షరతులను ఒప్పుకొన్నారు.

పాకిస్తాన్‌లో చైనా రాయబారి శ్రీ టింగ్ కువోకు, చైనాలో పాకిస్తాన్ రాయబారి శ్రీ ఏ. ఎస్. రెజా ఇందుకు సంబంధించిన ఒప్పందంపై సంతకాలు చేశారు.

సరిహద్దు చిహ్నాలను నెలకొల్పడానికి, విమానంనుంచి ఫోటోలు తీయడానికికూడా ఇందు మూలంగా ఏర్పాట్లు జరిగినవి.

సమస్త సర్వేబృందాలు వెంటనే సరిహద్దుకు తరలి వెడలనున్నవి.

చైనా-రష్యా వివాదంలో రుమేనియా తాటస్థ్యం

పెకింగ్‌తో పోటీకి బర్మాలో ప్రాబల్యంకోసం రష్యా ఆత్రం

బెర్లిన్, సెప్టెంబర్ 6: చైనా-రష్యా సిద్ధాంత వివాదంలో రుమేనియాతటస్థంగా వుంటున్నది. ఒక్క అణ్వస్త్ర పరీక్షా ఎరిమిత నిషేధం విషయంలోతప్ప, తక్కిన ఏ విషయంపైనా రుమేనియా చైనాను విమర్శించడంలేదు.

ఐరోపాలోని కమ్యూనిస్టు దేశాలలో ఒక్క ఆల్బేనియా తప్ప, మరి ఏ ఇతర కమ్యూనిస్టు దేశమూ రష్యాతో తగాదాలో చైనాను సమర్థించడంలేదు. కాని రుమేనియా మాత్రం ఇంతవరకు ఈ తగాదాను పురస్కరించుకొని చైనాను విమర్శించలేదు. రష్యాను కాదనలేదు. రుమేనియా ప్రజలు పెకింగ్‌చెప్పేది వినవచ్చు: రష్యా చెప్పేది వినవచ్చు. పెకింగ్ రేడియో రుమేనియాకు ప్రత్యేకమైన వార్తలను ప్రసారం చేస్తుంది. వాటిపై ఎటువంటి నిర్బంధములేదు. అట్లాగే రష్యా విషయంలో గూడాను.

అయితే ఇంత మాత్రంచేత పెకింగ్‌వాదాన్ని రుమేనియా బలపరుస్తున్నట్టు భావించరాదు. ప్రత్యక్షంగా చైనా విషయంలో రుమేనియా ఏమీ అనలేక పోవడానికి ఒకకారణం వుంది. అది రష్యాతో రుమేనియాకు వున్న ఆర్థిక సంబంధమైన తగాదాను గురించింది. రష్యా ఒద్దీలు లేకుండా తన ఆర్థిక వ్యవస్థను స్వతంత్రంగా రూపొందించుకోవాలని రుమేనియా అనుకుంటున్నది. రష్యా పేచీపెడుతున్నది. అందువల్ల అటు చైనా ఇటు రష్యాల మధ్య సాగుతున్న తగాదాలో, ఈ తమ తగాదా తీరనిపక్షంలో, ప్రమేయం పెట్టుకోవడం అవసరమని రుమేనియా అనుకుంటున్నది.

బర్మాలో ప్రాబల్యానికి సోవియట్ల కృషి

ఇది ఇట్లావుండగా బర్మాలో, చైనాతో పోటీగా, అధిక ప్రాబల్యాన్ని సంపాయించడానికి రష్యా తీవ్రతరమైన ప్రయత్నాలు చేస్తున్నది.

బర్మాలో "శీతలయుద్ధం" కమ్యూనిస్టులకు బర్మాప్రభుత్వానికి మధ్య సయోధ్యను కుదర్చడానికి చైనా ప్రయత్నంచేస్తూ, ఆ పార్టీ తిరిగి బహిరంగంగా పనిచేయడానికి అవకాశం కల్గేటట్లు చేయాలని ఉద్దేశిస్తూ వుండటంతోరష్యాలో ఈ ఆందోళన అధికమైంది.

ఇట్లా బర్మాలో తగుప్రాబల్యం సంపాయించేందుకు పిలుగా ఆదేశానికి వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలకు తగు సహాయం చేసే నిమిత్తం రష్యా గట్టిప్రయత్నాలు గూడా చేస్తున్నది. ఇందులో భాగంగా రష్యానుంచి వ్యావసాయిక నిపుణుల ప్రతినిధివర్గం ఒకటి బర్మాకువచ్చి పనిచేస్తోంది.

ఈలోగా ఐరోపానుంచి వస్తున్న వార్తలను బట్టి రష్యా పోటీగా ఒక కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌ను ఏర్పాటు చేయాలని చైనా గట్టిగా ఆలోచన చేస్తున్నట్లు తెలియస్తున్నది. ఈవిషయాన్ని వెల్లడిచేయకూడ్కూడ్కటిలో కొన్ని కరపత్రాలు బహిష్కరించేయబడి, ప్రచారంలోపెట్టబడుతున్నాయి. ఈ కరపత్రాలలో శ్రీయురులు కృశ్చేవ్, టిటోలపై తీవ్రమైన దూషణలతో కూడిన వ్రాతలు వున్నాయి.

"నిజమైన కమ్యూనిజం"ను గూర్చి ఇకముందు గూడా ఇట్టి కరపత్రాలు వెలువడగలవని, ఇప్పుడు వెలువడిన ఈ పత్రాలలో వెల్లడిచేయబడ్డది.

లోక్‌సభకు మహా విజ్ఞాపన పత్రం

హైదరాబాద్, సెప్టెంబర్ 5: ఈనెల 13 తేదీన లోక్‌సభకు మహావిజ్ఞాపన పత్రము సమర్పించేందుకు ఢిల్లీవెళ్ళేవారికోసము ఆదనముగా రైలుపెట్టెలు తగిలించడానికి రైల్వే అధికారులు అంగీకరించారు.

డిసెంబరు రైళ్ళేవారు 9 వ తేదీన విజయవాడ నుండి జి. టి. జనతా బళ్లకు అదనముగా ఒక పెట్టెను తగిలిస్తారు. సెంట్రల్ రైల్వేవారు 11 వ తేదీన సాయంత్రము 6 గంటలకు బయలుదేరే కాజీపేట లోకల్‌కు ఒక పెట్టెను తగిలిస్తారు. దానిని కాజీపేటలో జి. టి. ఎక్స్‌ప్రెస్‌కు జోడిస్తారు. ఇది 13 ఉదయం ఢిల్లీ చేరుతుంది.

భారత వాణిజ్య నౌకాబలగం

లక్ష్యాన్ని రెట్టింపుచేసే యోచన: మంత్రి వెల్లడి

బొంబాయి, సెప్టెంబరు 5: భారత వాణిజ్యనౌకల విషయంలో నిర్దేశించబడిన లక్ష్యాన్ని 20 లక్షల టన్నులనుంచి 40 లక్షల టన్నులకు పెంచవలసి ఉంటుందని కేంద్ర నౌకా వ్యవహారాలమంత్రి శ్రీ రాజ్ బహదూర్ తెలియజేశారు.

దేశంయొక్క వ్యాపారం, 2 కోట్ల టన్నులనుంచి 4 కోట్ల టన్నులకు పెరిగినందువల్ల టన్నులు 20 లక్షల టన్నుల లక్ష్యం చాలదని పశ్చిమభారత నౌకా వ్యాపారస్థుల సంఘం లౌకవార్షిక సర్వసభ్య సమావేశానికి నిన్న యిక్కడ ప్రారంభోపన్యాసం జరుపుతూ మంత్రి విశదంచేశారు.

మన వాణిజ్య నౌకాయాపారం అభివృద్ధి చెందిన ఫలితం, గత రెండుమూడు సంవత్సరాలలోను, దేశంయొక్క మొత్తం వ్యాపారపు వాటా 9 శాతంనుంచి 12 శాతానికి పెరిగిందని ఆయన చెప్పారు.

నౌకా వాణిజ్యంలో జాతీయ నౌకాస్థావరాలు ప్రస్తుతం, 30 శాతంవరకు సరుకులను చేరవేస్తున్నాయనీ, కొన్నికొన్ని మార్గాలలో 50 శాతం వరకూగూడ చేరవేయటం జరుగుతున్నదనీ శ్రీ రాజ్ బహదూర్ తెలిపారు.

ప్రపంచ పత్రికా రచయితల సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 5: నేపుల్సు (ఇటలీ)లో జరిగే పత్రికా రచయితల తృతీయ సమావేశానికి భారత పత్రికా రచయితల తరపున 6 గురు వర్తమానకులుగా పోజరుగా నున్నారు శ్రీ వి. యస్. భూషణ్ రావు (బొంబాయి) నాయకుడుగా వున్న ఈ బృందములో ఆంధ్రప్రదేశ్ యూనియన్‌కు చెందిన శ్రీ జి. రామారావుకూడా వున్నారు.

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు
షోనాన్ పశువుల మందులకు
ఏజంట్లు కావలెను
—★—
వివరములకు:
శ్రీ భాస్కర ఆటోమోబైల్సు & జనరల్ ఏజన్సీస్,
'శ్రీరామదాస్ బిల్డింగ్స్', పోస్టు బాక్సు నెం. 42, కాకినాడ.
SWASTIK

అస్పృశ్యతా నివారణ

చట్టాలను కటుదిట్టంగా అమలుచేసే యోచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: అస్పృశ్యతా నివారణచట్టాలు వివిధంగా అమలు జరుగుతున్నదీ ప్రభుత్వం విమర్శనాదృష్టితో పరిశీలిస్తున్నదనీ, వాటి అమలుకు ప్రతిబంధకమవుతున్న లోపాలను సరిదిద్దుతుందనీ దేశీయవ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి మరకతం చంద్రశేఖరన్ నేడు లోక్‌సభలో తెలిపారు.

షెడ్యూలుకులాలు, తెగలకమీషనర్ సమర్పించిన 11, 12 నివేదికలపై చర్చకు సమాధానమిస్తూ శ్రీమతి చంద్రశేఖరన్ ఇంకా ఇట్లా అన్నారు: షెడ్యూలుకులాల వారికి ప్రత్యేకించిన ఉద్యోగాలను తర్వాతి సంవత్సరాలకు అట్లాగే తీసుకుపోవడం తగదని సుప్రీంకోర్టు చేసిన తీర్పుయాన్ని ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తుంది. షెడ్యూల్డువర్గాల వ్యాయవిహిత ప్రయోజనాల సంరక్షణకు సర్వజాగ్రత్తలూ తీసుకొంటుంది.

వెనుకబడినవర్గాల సమస్యను చూసే వ్యవస్థను బలపరిచేందుకు దేశీయ వ్యవహారాలశాఖ చర్యలు తీసుకొంటోంది. కమీషనర్ ప్రతిసగులను ప్రతిరాష్ట్రంలోనూ వుంచే ఏర్పాటు జరుగుతోంది. మరీ పెద్దరాష్ట్రాలలో ఇద్దరు ప్రతినిధులనుకూడా నియమిస్తారు.

భూములు లేని పారిజనులకు భూములు కేటాయించే విషయాన్ని ప్లానింగ్ కమీషన్ బృందం ఒకటి త్వరలో పరిశీలించి, తగుసూచనలుచేస్తుంది. ఊరికేపడివున్న భూములను పంచిపెట్టినంతమాత్రాన ప్రయోజనం ఏమీ వుండదు. వాటికి నీటివసతులు వగైరా సమకూర్చాలి. హరిజనులకు నిజంగా ప్రయోజనంగా వుండేటట్లు భూములంపిణీ జరగాలని ప్రభుత్వ అభిప్రాయం."

హరిజనులకు వేరే హాస్టల్స్ ఏర్పాటుచేసే పద్ధతి ఆపివేస్తున్నాము. అస్పృశ్యులం విద్యార్థులనూ సమ్మిళితంచేసే ఉద్దేశంతో హరిజన హాస్టల్స్‌లో ఇతరులకూ, ఇతర హాస్టల్స్‌లో హరిజనులకూ ఎక్కువస్థానాలు ఇచ్చేవిధంగా ఏర్పాటు చేయదలిచాము

షెడ్యూల్డువర్గాలవారికి తర్ఫీదు ఏర్పాటు చేసినమీదట ఐ. ఎ. ఎస్., ఐ. పి. ఎస్. ఉద్యోగాలలో ప్రత్యేకించిన స్థానాలు అన్నీ భర్తీ చేయటం సాధ్యమయింది. ఒకటి, రెండు తరగతుల ఉద్యోగాలలో స్థానాలను ప్రత్యేకించే పద్ధతిని మెరుగుపర్చటానికిగల అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

దీనికిముందు నేడు జరిగిన చర్చలో కొందరు సభ్యులు అయారాష్ట్రాలలో, అస్పృశ్యతానివారణం అమలు జరుగుతున్న తీరును విమర్శించారు.

పాక్ మంత్రివర్గ పునర్విభజన

భుట్టోశాఖ మార్పులేదు: క్రొత్తగా ఇద్దరు మంత్రులు

రావల్పిండి, సెప్టెంబర్ 4: పాక్ మంత్రివర్గంలో శాఖల పునర్విభజన జరిగినప్పటికీ ఊహాగానానికి విరుద్ధంగా శ్రీ జడ్ ఎ. భుట్టో మాత్రం మామూలుగా విదేశాంగమంత్రిగానే వున్నారు. నేడు క్రొత్తగా ప్రమాణం స్వీకరించిన ఇద్దరు మంత్రులలో ఒకరికి తమ అధ్యక్షానగల పరిశ్రమల సహజసంపదల శాఖను వదిలారు. పైగా ఈయన బంధువు పీకే భుట్టో అల్యానుంచి జాతీయ శాసనసభకు పెద్ద మెజారిటీతో ఎన్నిక కావడంవల్ల ఈయనకు అధికారవర్గ మన్సిలిగ్‌లో నుంచి స్థానం కూడా లభించింది. శ్రీ భుటో నమితిలో పాక్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించడానికి వెళ్ళబోతున్నారు.

క్రొత్తగా చేరిన రెండవ మంత్రి ఎ. టి. ఎం. ముస్తఫా. ఈయనకు అయూబ్ తమ అధీనంలోగల విద్యా-సమాచార శాఖను వప్పగించారు. ఈయన తూర్పు పాకిస్తాన్‌కు చెందినవారు. ఆహార వ్యవసాయశాఖ రాణా అబ్దుల్ హమీద్‌కు మార్చివేశారు. మంత్రుల సంఖ్య 10, ఇది 12 కు పెంచుతారు. అప్పుడు అధ్యక్షునికి గల ప్రత్యేక ఆసిస్టెంట్లు ఇద్దరూ మంత్రులుగా మారుతారు.

సచివాలయం పనివేళలు

హైదరాబాద్, సెప్టెంబర్ 5: సచివాలయంలోని శాఖలు 1-0 నుంచి 3 గంటల మధ్య అర్ధగంట విశ్రాంతితో ఉదయం 11 నుండి సా 5-30 వరకు పనిచేస్తాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు వుత్తర్వులిచ్చారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, సెప్టెంబర్ 5: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఉదయం గవర్నరును సందర్శించారు.

సాయంత్రం శ్రీమతి రాజకుమారి శ్రీ నాగేశ్ రెడ్‌క్రాస్ శత వార్షికోత్సవ సంఘ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆంధ్రసచిత్రవారపత్రిక
దీపావళి కథల పోటీ
మొదటి బహుమతి: రు. 650
రెండవ బహుమతి: రు. 450
మూడవ బహుమతి: రు. 225
ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దీపావళికి కథలపోటీ నొకదాన్ని నిర్వహింప నిశ్చయించాము. రచయితలందరూ ఎప్పటివలెనే ఈ అవకాశాన్ని వినియోగించుకుని పోటీ జయప్రదం చేయగలరని ఆశిస్తున్నాము.
నిబంధనలు
- కథలు స్వంత రచనలై ఉండాలి. అనువాదాలు, అనుసరణలు పంపకూడదు.
- ఇతివృత్తం పీలైనంతవరకు ఆంధ్ర ప్రజాజీవనానికి దగ్గరగా వుంటే బాగుంటుంది.
- కవరుపైన 'దీపావళి కథలపోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
- రచన ఇరవై అరకాపు పేజీలకు మించరాదు.
- రచనలు కాగితానికి ఒకవైపుననే వ్రాయాలి. రెండు వ్రక్కల వ్రాసిన రచనలను పరిశీలించటం జరగదు.
- పోటీలో బహుమతి పొందని కొన్ని కథలను విడిగా ప్రచురించవచ్చు.
- వ్రాతప్రతులు 21-9-63 లోగా మా కార్యాలయానికి చేరాలి.
- రచనలు త్రిప్పిపంపగోరేవారు, స్వంత చిరునామా గల కవరుకు తగు తపాలా బిళ్ళలు అంటించి రచనలతో జతపరచి పంపాలి. దరిమిలా పంపే పోస్టేజి అంగీకరింపబడదు.
- పోటీలో తుది నిర్ణయం సంపాదకులదే. ఈ విషయమై ఏవిధమైన ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

గోద్రెజ్ తయారుచేసిన
మరొక మేలిరకం తాళం
రు. 3-90
(అమ్మకం పన్నులు అదనం)
సక్రమ పద్ధతిన, యంత్రాలపై పదునిదిద్దబడిన, మేలిరకం తాళాలు తయారుచేస్తున్న గోద్రెజ్ ఇప్పుడు మీ సైకిళ్ళను భద్రపరచుకొనడానికిగాను ప్రత్యేక రకమైన తాళం తయారు చేసింది.
గోద్రెజ్ పిన్-సిలిండర్ సైకిల్ తాళం
చిరకాలం మనగల నల్ల ఎనామెల్ పూత
సైకిళ్ల తాళాలలో నామం గోద్రెజ్ లంగరు మార్కు శ్రద్ధగా గమనించండి
GL 1/12-62 (28 cm × 2) TEL.

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద బహుళ చవితి

1963 సం॥ సెప్టెంబరు 7 శనివారం

బ॥ చవితి వ 1-48; అశ్విని తా॥ 9-30; వర్జ్యం సా॥ 5-51 ల 7 19 కు

బహు॥ పంచమి సెప్టెంబరు 8 ఆదివారం

బహు॥ పంచమి వ 11 0; భరణి సా॥ 7-34; వర్జ్యం ఉ 6 20 ల 7-49 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవు యొనరించిన
నరనర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి పేయకునిరి
పరాయణము పరమధర్మపథములిండెన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద బహుళ చవితి శనివారం

ఉపాధ్యాయ వృత్తి

విరుటి మాదిరిగానే ఈయన కూడా రాష్ట్రపతి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని దేశమంతటా ఉపాధ్యాయ దినోత్సవం జరుపబడింది. రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడుగా జీవితం ఆరంభించి దేశంలో కెల్లా ఉన్నతోన్నతమైన రాష్ట్రపతి పదవి అలంకరించడంచేత ఉపాధ్యాయవృత్తి ఎంతటి మాననీయమైనదో గుర్తుకు తెచ్చి, ఇటు ఉపాధ్యాయులు, అటు సంఘము ఈ వృత్తిని విలక్షణమైనదిగా చేయడంలో తమతమ బాధ్యతలను నిర్వర్తించాలని పదేపదే హెచ్చరించడమే ఈ ఉత్సవంయొక్క ప్రధానోద్దేశ్యం.

అయితే "ఆచార్య దేవో భవ" అంటూ అనాదిగా గురువును దైవసముడుగా ఎంచుకునే ఈ దేశంలో ఉపాధ్యాయ వృత్తియొక్క ప్రాశస్త్యాన్ని గురించి ఉత్సవాలద్వారా ఇప్పుడు జ్ఞాపకం చేయవలసిరావడం నిజంగా విచారకరమైన సంగతి; తతిమ్మా అన్నింటివలెనే ఇదికూడా తారుమారైంది. గురుశిష్యుల ప్రధానమయిన జాతినిర్మాణ కృషిలో పాల్గొంటున్నామనే చైతన్యంతో తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఉపరాష్ట్రపతి జకీర్ హుస్సేన్ నేడు ఆకాశవాణిద్వారా ఉద్బోధించారు.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని చేసిన ఒక ప్రసంగంలో ఉపరాష్ట్రపతి ఇంకా ఇట్లా అన్నారు మానవజాతి వృద్ధి చెందుకొన్న వివిధ సంస్కృతులలో ఉత్తమమైన వాటన్నిటి మేళవింపుతో, అపూర్వమూ అద్వితీయమూ అయినరీతిగా మనప్రజల నిర్మాణం చేసుకొని మహాభాగ్యంగా భావించుకొంటున్న మహత్తర విలువను కాపాడవలసినది తామేనని ఉపాధ్యాయులు గుర్తించాలి. ఇందుకు ఆ మహత్తర విలువ ఏమిటో వారు అనుభవపూర్వకంగా అవగాహన చేసుకోవాలి. భారతీయ ఉపాధ్యాయునికి తన కర్తవ్యంయొక్క విశేష విశిష్టతనూ, పాఠ్యాన్ని తెలియజెప్పే తార్కాణం, ఒక మహోపాధ్యాయుడు ఈ దేశపు రాష్ట్రపతిగా ఉండటంకంటే మరొకటేమి వుండగలదు? ఆ మహోపాధ్యాయుని 75 వ జన్మదినాన్ని నేడు మనం జరుపుకొంటున్నాము.

ఉపాధ్యాయుని ప్రధాన కర్తవ్యం అరిషడ్వర్గమైన, అభివృద్ధి చెందుతున్న మనస్సును తీర్చిదిద్దటం. మొగ్గగా వుండవలసిన మనిషివ్యక్తిత్వానికి రూపురేఖలు తీర్చటం. పొర్దుతం, అదమాయింపు ఉపాధ్యాయుని పనికాదు. ఎత్తుడిలో నడిపి, సేవచేసి, విద్యార్థి అవగాహన చేసుకొనేటట్లు బలవంతం పెంచేటట్లు చేయటమే ఆతని పని. సూక్ష్మంగా చెప్పాలంటే ఉపాధ్యాయుడు ప్రజాసేవకుడు, ప్రజానాయకుడు.

దక్షిణ రొడీషియాపై 9 తేదీన మండలి చర్చ

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 5: దక్షిణ రొడీషియాలో పరిస్థితి చర్చకు భద్రతామండలి 9వ తేదీన సమావేశమవుతుంది. శ్వేతజాతి అధిపత్యాని బలపరిచే ప్రభుత్వానికి కొన్ని అధికారాలను బ్రిటన్ దత్తం చేయడాన్ని వ్యతిరేకించే 32 ఆఫ్రికన్ ప్రతినిధివర్గాల అభ్యర్థనపై ఈ సమావేశం జరుగుతుంది.

సువర్ణ నియంత్రణం పునఃపరిశీలన

ఖేరా అధ్యక్షుడుగా సంఘం ఏర్పాటు: పది పన్నెండు రోజుల్లో నివేదిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: సువర్ణనియంత్రి ఉత్తర్వు ఏ విధంగా పని చేస్తున్నది సమీక్షించటానికి మంత్రి మండలి కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఖేరా అధ్యక్షునిగా ఒకే ఉన్నతాధికారసంఘాన్ని ఏర్పాటు చేశారు.

పార్లమెంటు ప్రమేయ సమావేశం సెప్టెంబరు 20 వ తేదీలో ఆరంభమయింది అలాగా ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి సువర్ణ నియంత్రణ ఉత్తర్వును గురించి ప్రకటన చేయటానికి వీలుగా ఈ సంఘం 10, 12 రోజులలో తన నివేదికను సమర్పిస్తుందని అనుకుంటున్నారు.

ఈ సంఘంలో సభ్యులు: ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా, రెవిన్యూ, కర్పు వ్యవహారాల కార్యదర్శి శ్రీ వి. టి. దేశాయీగారూ, శ్రీ ఎస్. భూతలింగం (ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారుడు డా. ఐ. జి. పటేల్.

కోటక్ రాజీనామా లేఖ

మజర్లమండలి అధ్యక్షుడు శ్రీ జి. బి. కోటక్ తన పదవికి రాజీనామా నివ్వదలచినట్లు మాజీ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ కొద్దిరోజుల్లో పదవినుండి నిష్క్రమిస్తారనగా వారికి లేఖ వ్రాశారు. వారి రాజీనామాను గురించి నిర్ణయం తీసుకునే విషయాన్ని శ్రీ మొరార్జీ శ్రీ టి. టి. కృష్ణమాచారికి అప్పగించారు.

మద్రాస్, సెప్టెంబర్ 5: వినియోగదారుల సహకారసంఘాలను రాష్ట్రంలోని మరో 19 పట్టణాలకు విస్తరించబోయే దలవారు దీనితో ఈ సంఘముక్రిందకు 28 పట్టణాలు వస్తాయి.

మైసూరు మంత్రివర్గ సభ్యులసంఖ్య

తగ్గదని ముఖ్యమంత్రి ప్రకటన

బెంగుళూరు, సెప్టెంబరు 5: మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్ నిజలింగప్ప నేడు శాసనసభలో ప్రసంగిస్తూ ఇప్పటి మంత్రులలో రష్ట్రమంత్రివర్గ సభ్యులను తగ్గించటానికి అవకాశం తనకు కనిపించడంలేదన్నారు. ఇప్పటిమంత్రివర్గంలో 10 మందిమంత్రులు, 15 మంది ఉపమంత్రులు వున్నారు.

మంత్రులసంఖ్యను తగ్గించాలని ఒక సభ్యుడు చేసిన సూచనకు ముఖ్యమంత్రి సమాధానంచెబుతూ ఇప్పుడు వస్తున్న సూచనను పార్టీనాయకుడుగా తాను పరిశీలించగలనని అయితే వెంటనే మంత్రులంతా రాజీనామా చేయటం సలహా ఇవ్వలేదని తాను భావిస్తున్నట్లు స్పష్టంచేశారు

అహమ్మదాబాద్‌కు సంజీవయ్య ప్రయాణం

గుజరాత్ కాంగ్రెసు నాయకులతో చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: గుజరాత్ కాంగ్రెసు నాయకులతో, ఆ రాష్ట్రకాంగ్రెసు వ్యవహారాలను గూర్చి మంతనాలు జరుపడానికి అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య ఈ నెలవదేదిన అహమ్మదాబాద్ వెడుతున్నారు.

శాసనసభ కాంగ్రెసుపార్టీ విశ్వాసంపొందనందుచేత ముఖ్యమంత్రి డా॥ జీవరాజ్ మెహతాను ఆదేశించమని కోరుతూ 73 మంది కాంగ్రెసు శాసనసభ్యులు చేసిన విజ్ఞప్తిని గూర్చి శ్రీ సంజీవయ్య ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునితోనూ, ముఖ్యమంత్రితోనూ, రాష్ట్రకాంగ్రెసులోని పోటీవర్గాల నాయకులతోనూ చర్చిస్తారు.

కేంద్రపార్లమెంటరీబోర్డు ఈ నెల 3 వ తేదీన సమావేశమైనప్పుడు పై విజ్ఞప్తిని పరిశీలించి, దానివిషయంలో తగు నిర్ణయాన్ని అధికారాన్ని కాంగ్రెసు అధ్యక్షునకు ఇచ్చింది.

శ్రీ సంజీవయ్య సెప్టెంబరు 9 వ తేదీన ఢిల్లీకి తిరిగి వస్తారు.

ఫ్లాష్ ప్రచురణ కేసు

హైదరాబాద్, సెప్టెం 6. ఫ్లాష్ ప్రచురణ కేసులో ఆరవనగర మాజీస్టేటుటీర్పును నాయిదావేశారు.

ఉపాధ్యాయ వృత్తి

ఉపరాష్ట్రపతి జకీర్ హుస్సేన్ ప్రసంగం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5: ఉపాధ్యాయులు తాము చేసేది ఒక మహాత్కార్యమనేభావంతో, ఆత్మగౌరవంతో ప్రధానమయిన జాతినిర్మాణ కృషిలో పాల్గొంటున్నామనే చైతన్యంతో తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఉపరాష్ట్రపతి జకీర్ హుస్సేన్ నేడు ఆకాశవాణిద్వారా ఉద్బోధించారు.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని చేసిన ఒక ప్రసంగంలో ఉపరాష్ట్రపతి ఇంకా ఇట్లా అన్నారు మానవజాతి వృద్ధి చెందుకొన్న వివిధ సంస్కృతులలో ఉత్తమమైన వాటన్నిటి మేళవింపుతో, అపూర్వమూ అద్వితీయమూ అయినరీతిగా మనప్రజల నిర్మాణం చేసుకొని మహాభాగ్యంగా భావించుకొంటున్న మహత్తర విలువను కాపాడవలసినది తామేనని ఉపాధ్యాయులు గుర్తించాలి. ఇందుకు ఆ మహత్తర విలువ ఏమిటో వారు అనుభవపూర్వకంగా అవగాహన చేసుకోవాలి. భారతీయ ఉపాధ్యాయునికి తన కర్తవ్యంయొక్క విశేష విశిష్టతనూ, పాఠ్యాన్ని తెలియజెప్పే తార్కాణం, ఒక మహోపాధ్యాయుడు ఈ దేశపు రాష్ట్రపతిగా ఉండటంకంటే మరొకటేమి వుండగలదు? ఆ మహోపాధ్యాయుని 75 వ జన్మదినాన్ని నేడు మనం జరుపుకొంటున్నాము.

ఉపాధ్యాయుని ప్రధాన కర్తవ్యం అరిషడ్వర్గమైన, అభివృద్ధి చెందుతున్న మనస్సును తీర్చిదిద్దటం. మొగ్గగా వుండవలసిన మనిషివ్యక్తిత్వానికి రూపురేఖలు తీర్చటం. పొర్దుతం, అదమాయింపు ఉపాధ్యాయుని పనికాదు. ఎత్తుడిలో నడిపి, సేవచేసి, విద్యార్థి అవగాహన చేసుకొనేటట్లు బలవంతం పెంచేటట్లు చేయటమే ఆతని పని. సూక్ష్మంగా చెప్పాలంటే ఉపాధ్యాయుడు ప్రజాసేవకుడు, ప్రజానాయకుడు.

నినాదాలున్న కరెన్సీనోట్లు

చెల్లకుండా చేయాలని ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: అభ్యంతరకరమైన రాజకీయ నినాదాలు వ్రాయబడి ఉన్న కరెన్సీ నోట్లను చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించే అధికారాలను స్వీకరించటానికి కేంద్రప్రభుత్వం నిశ్చయించినట్టు తెలుసు న్నది.

దక్షిణ భారత్‌లో ఒక పార్టీ అభిమాన పార్టీ లక్ష్యాలను ప్రచారంలోకి తేవటానికి నోట్లపై నినాదాలు వ్రాసేవద్దతి నానాటికీ ఎక్కువ చేస్తున్నట్టు కేంద్రానికి వార్తలు అందాయి. అందువల్ల ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది.

పాకిస్తానీకి బొంబాయి సినీనటుని ఆశ్రయం

పోలీసులచే స్టూడియోలు ఇళ్లు సోదా. దిలీప్‌కుమార్ ఫిర్యాదు

బొంబాయి, సెప్టెం 6 జాతీయ విద్రోహ కార్యకలాపాలు సాగుతున్నవన్న అనుమానంతో కేంద్ర అపరాధ పరిశోధకశాఖ పోలీసులు 2 వ తేదీ రాత్రి రెండుప్రముఖ ఫిలిం స్టూడియోలపైన, ఇద్దరు ప్రఖ్యాత సినీనటుల ఇండ్లపైన దాడిచేసి సోదాచేశారు వివరాలు తెలుపలేదు. కాని ఒక పాకిస్తానీ పౌరుడు ఈ ఇద్దరు నటులో ఒకరి ఇంట్లో మకాం చేస్తున్నట్లు తెలిసింది.

అగ్రశ్రేణి నటుడు దిలీప్‌కుమార్ మొన్న మహారాష్ట్ర ముఖ్యమంత్రిని హోంమంత్రిని కలుసుకున్నారు. దిలీప్‌కుమార్ ఇల్లుకూడా సోదాచేశారట.

ఫిలిం స్టూడియోలపైనా, సినీనటుల ఇండ్లపైన జరిగిన దాడిలో దొరికిన పత్రాలను, కాగితాలను పరిశీలించి కలకత్తాకు పంపించారని నమ్మకంగా తెలిసింది. అక్కడ ప్రమత్తం విచారణ జరుగుతున్న పాకిస్తానీ గూఢచారి కేసుకు ఈ పత్రాలకు సంబంధం వున్నదట.

ఆర్కీడ్, సెప్టెంబర్ 5: ఆల్బేనియా ప్రధానమంత్రి శ్రీ మహమద్ బెన్‌బెల్లా నేడు మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించారు. మూడు శాఖలను జాతీయ ఆర్థికశాఖ మంత్రి అధ్యక్షత్వాన పుంచారు.

ఒరిస్సాకాంగ్రెసు పార్టీనాయకత్వం

పోటీవుండగల సూచన

భువనేశ్వర్, సెప్టెంబరు 6: ఒరిస్సా కాంగ్రెసు శాసనసభా పక్షానికి నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగకపోవచ్చునని శ్రీ సురేంద్రనాథ్ పట్నాయక్‌చేసిన ప్రకటన నేడచ్చట కాంగ్రెసువర్గాలలో పెద్ద సంచలనాన్ని తెచ్చింది. కాంగ్రెసు చీలికదారులలో ప్రముఖులు శ్రీ సురేంద్రనాథ్ నేడచ్చట విలేకరులతో మాట్లాడుతూ విదాసంత్రి శ్రీ పట్రమోహన్ ప్రధాన చీలికదారుల అభ్యర్థిగా అధికారవర్గం ప్రతినిధి శ్రీ బీరేన్ మిత్రతో పార్టీ నాయకత్వానికి పోటీచేయగలరని వెల్లడించారు.

శ్రీ పట్రమోహన్ ప్రధాన ఇందుకు సంబంధించిన చర్చకు అవకాశములిస్తూ "పార్టీనాయకత్వానికి పోటీచేయమని వత్తిడి కొందరు కోరారు. కాని నేనింకా ఒక నిర్ణయానికి రాలేదు" అన్నారు. (స్వ. వి.)

యు. పి. క్రొత్త నాయకుని ఎన్నికతేదీ

పార్టీకి క్రొత్త నాయకుని ఎన్నుకునేందుకు యు. పి. శాసనసభ కాంగ్రెసుసమితి సెప్టెంబరు 21 వ సమావేశమవుతున్నది. మంత్రి శ్రీ సి. బి. గుప్తా, శ్రీ కామరాజ్ [illegible] ఎన్నిక సహిగాను, [illegible] మూసేందుకు ఆయన [illegible] గానే లక్నోకు రావచ్చు. [illegible] గుజరాత్ శాసన [illegible] మూడురోజులపాటు [illegible] వర్చిన ంది.

ఒరిస్సాలో పార్టీనాయకుని ఎన్నికకు పోటీ వుండదని, ఉపనాయకుడు శ్రీ బీరేన్ మిత్ర ఎన్నిక కావడం తథ్యమని ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ నేడు విలేకరులకు తెలియజేశారు. ఆరు రాష్ట్రాలలోను ఈనెల 25 లోగా పార్టీ నాయకుల ఎన్నికల పూర్తి చేయించి అక్టోబర్ 2 వ క్రొత్త మంత్రివర్గాలు ప్రమాణం స్వీకరించేట్లు చూడాలని కాంగ్రెసు కేంద్ర సంఘం నిశ్చయించినట్లు వెల్లడించారు.

గుజరాత్ శాసనసభ కాంగ్రెసుకు, ప్రదేశ్ కాంగ్రెసుకు మధ్య పెరుగుతున్న విభేదాలు విదారించడానికి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య సెప్టెంబరు 8 న అహమ్మదాబాదుకు వెడతారు.

పంజాబురాజకీయాల అనిశ్చితస్థితి; ఆంధ్రకు మద్రాసు వారసత్వం

క్రామరాజ్ పథకంక్రింద ఉద్వేశించిన తొలి జట్టు రాజీనామాలతో పంజాబు ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ పేరు లేకపోవడం ఆయన వ్యతిరేకులకు నిరుత్సాహం కలిగించింది. అయితే శ్రీ కైరాన్ మీద వచ్చిన ఆరోపణలనుగురించి తాను స్వయంగా పరిశీలనలు జరుపుతున్నట్టుగా గురువారంనాడు లోక్‌సభలో శ్రీ నెహ్రూ చేసిన ప్రకటన చండీఘర్‌లోని రాజకీయ వర్గాలలో విభిన్నమైన వ్యాఖ్యానాలకు దారితీసింది. ప్రధాని చేసిన ప్రకటన శ్రీ కైరాన్‌కు అనుకూలంగా ఉందని కొందరు వ్యాఖ్యానించగా, పదవీత్యాగంచేసి పెద్దల రెండవజాబితాలో శ్రీ కైరాన్ పేరుకూడా ఉండవచ్చుననడానికి ఇది నాందిని మరికొందరు వ్యాఖ్యానించారు. దీనితో పంజాబు రాజకీయాలలో తిరిగి తీవ్రమైన అనిశ్చితపరిస్థితి ఏర్పడింది. ఊహాగానాలకు, రకరకాలుగా బలాబలాల సమీకరణకు దారితీసింది. కాంగ్రెసు చీలికదారులు సర్దార్ కైరాన్‌ను పదవీభ్రష్టుణ్ణి చేయడానికి దలతో ప్రయత్నిస్తూ ఉండగా, [illegible] పరిస్థితి ఏర్పడకుండా నివారించడం [illegible] పదవీభ్రష్టుణ్ణి చేయడానికి దలతో ప్రయత్నిస్తూ ఉండగా, పరిస్థితి ఏర్పడకుండా నివారించడం [illegible] అధికారవర్గంకూడా అంతే పట్టుదలతో వ్యవహరిస్తూ ఉంది.

ఈ వ్యవహారంలో, అసలు నాటకంలో కథానాయకుడే చొరవతీసుకొనడాన్ని అందరూ గమనించారు. ఆరుగురు కేంద్ర మంత్రులు, ఆరుగురురాష్ట్రముఖ్యమంత్రులరాజీనామాలను అంగీకరించినట్టుగా శ్రీ నెహ్రూ ప్రకటన వెలువడిన వెంటనే సర్దార్ కైరాన్ హుటాహుటిని ఢిల్లీ వెళ్లారు. కాంగ్రెసు అధ్యక్షుణ్ణి, పదవీ విరమణ చేయనున్న కేంద్ర మంత్రులను కలుసుకున్నారు. పదవీత్యాగం చేస్తున్నవారికి తన అభినందనాలు తెలియజేయడానికి శ్రీ కైరాన్ ఇలా చేశారని పైకి చెప్పుకొనడం జరిగినా, పంజాబు విషయంలో అందులోను తన పదవి విషయంలో కాంగ్రెసు అధిష్టానవర్గం ధోరణి ఎలా ఉన్నదీ తెలుసుకొనడానికాను శ్రీ కైరాన్ ఇలా చేశాడనికూడా భావించేవారు ఉన్నారు. రాజీనామాల అంగీకారం సందర్భంలో కొందరు వ్యక్తులు కొన్ని స్థానాలలో తప్పనిసరి అనే వాదనకు ఇక ఎంతమాత్రం అవకాశంలేదని శ్రీ నెహ్రూ ఇప్పుడు నిరూపించినందున, శ్రీ కైరాన్ మనస్సులో ధైర్యం పరుగెడుతున్నాయి. అన్నిరకాల "ధాన్య"కు వదిలిపెట్టే తత్వంకాదుఅనుటకు, సర్దార్ కైరాన్ కాంగ్రెసు అధ్యక్షునితో జరిపిన సమాలోచనలో, కాంగ్రెసు చీలికదారుల తరపున సర్దార్ ప్రతాప్‌సింగ్ రారేవాలా అందజేసిన నివేదికలోని ఆరోపణలన్నింటికీ సమాధానం చెప్పారట. తన సంగతి ఆలోచనకు వచ్చినప్పుడు కాంగ్రెసు అధిష్టానవర్గానికి రాగల అనుమానాలన్నింటికీ సమాధానాన్ని శ్రీ కైరాన్ ముందుగానే ఇలా చెప్పి ఉంచుతున్నారన్నమాట. పదవీత్యాగం చేస్తున్న కేంద్రమంత్రులలో ముఖ్యులు, కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డులో సభ్యులైనవారుకనుక, ఎందుకైనా మంచిదని శ్రీ కైరాన్ వారినికూడా కలుసుకుని, "ముందరిరాజీనామాలు బంధం" తేసి ఉంచారని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

మొత్తంమీద శ్రీ కైరాన్ ఢిల్లీ ప్రయాణం ఆయనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచినట్టుగా ఉంది. ఇందుకు కారణం ఉన్నా లేకపోయినా, ఢిల్లీనుంచి చండీఘర్‌కు వచ్చినతర్వాత శ్రీ కైరాన్ పత్రికా విలేకరులతో మాట్లాడినప్పుడు, తా నిప్పటి పదవిలోనే ఇంకా ఉండిపోగలనన్న నమ్మకాన్ని వ్యక్తంచేశారు.

సర్దార్ కైరాన్ దూరాలోచనలో చేసిన మరొకపనినిగూడా చండీఘర్ రాజకీయ వర్గాలు గమనించాయి: రాష్ట్ర వ్యవహారాల మంత్రి శ్రీ మోహన్‌లాల్ కూడా తన రాజీనామాను సమర్పించారు. కామరాజ్ పథకంప్రకారం శ్రీ నెహ్రూకు సమర్పించిన రాజీనామాపత్రాలు పంపించినవారిలో శ్రీ మోహన్‌లాల్‌తోపాటు సమాజసంక్షేమ శాఖామంత్రి సర్దార్ దర్బారాసింగ్‌కూడా ఉన్నాడు. కాంగ్రెసు చీలికదారులలో శ్రీ దర్బార్‌సింగ్ ప్రముఖుడు. అయితే ఉభయవర్గాల మధ్య సాగుతున్న పోటాపోటీలో ఆయన అందరికీ ముందుస్థానంలో నిలవడంలేదు. ఇక శ్రీ మోహన్‌లాల్ ముఖ్యమంత్రికి కుడిభుజం వంటివాడు. శ్రీ మోహన్‌లాల్ రాజీనామాతోపాటు పంజాబులో కాంగ్రెసు పునరుజ్జీవనకు ఆయనసేవను వినియోగించాలని సిఫారసు చేస్తున్న లేఖనుకూడా జతపరచి శ్రీ కైరాన్ పంపించారు. కాంగ్రెసు అధిష్టానవర్గంవారు ఈ బాధ్యతను శ్రీ దర్బారాసింగ్‌కు అప్పగింత పెట్టగల అవకాశం లేకుండా చేయడానికి, తాను ముఖ్యమంత్రిగానే కొనసాగడానికిగాను సర్దార్ కైరాన్ ఈ వ్యూహం పన్నారంటున్నారు.

ఈవిధంగా ఎత్తుకు పైఎత్తులు వేసిన తర్వాత, శ్రీ కైరాన్ అనుచరులు, పంజాబ్‌కు శ్రీ కైరాన్ నాయకత్వం తప్పనిసరి అనేది కేంద్రంకూడా గుర్తించిందనే ప్రచారం చేస్తున్నారు. దీనికితోడు ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలలో కైరాన్‌వర్గానికి లభించిన అఖండ విజయంవల్ల, రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థమీద శ్రీ కైరాన్‌కు తిరుగులేని పలుకుబడి కలదని వీరు చెప్పుకొనడానికికూడా వీలుకలిగించింది. అయితే కాంగ్రెసుసంస్థ ఎన్నికలు సక్రమంగా నిర్వహించలేదన్న ఆరోపణలు ఉన్నాయి. రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ రాధారమణ్ కూడా ఈ ఆరోపణలను ధృవపరచారు. ఈ వివాదం కాంగ్రెసులో ద్వేషాలను మరీ పెంచింది. జలంధర్‌లో కాంగ్రెసువాదులు కోర్టు దావాలు కూడా వేసుకున్నారు. ఈవిధంగా కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఒకవైపున కాంగ్రెసు పునరుజ్జీవనకు కృషిచేస్తూ ఉండగా, కానవస్తున్న ఈ శోచనీయ పరిణామాలను సులభంగా త్రోసివేయడానికివీలు లేదనిచండీఘర్‌రాజకీయవర్గాలు విశ్వసిస్తున్నవి.

ఆంధ్రప్రదేశ్

ఆంధ్రలో ఏ ముఖ్యమంత్రి పీఠకాంక్ష వదనలో ఉండరాదన్న "శాసం" వంటిది ఏదో పనిచేస్తూ ఉన్నట్టు కానవస్తున్నది. బహుశా ఇది ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్రకు లభించిన వారసత్వం అని చెప్పుకున్నా చెప్పుకోవచ్చు.

1946 నుంచి 1953 వరకు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో నలుగురు ముఖ్యమంత్రులు (శ్రీయుతులు ప్రకాశం, ఓమందూరు రామస్వామి రెడ్డియార్, కుమారస్వామిరాజా, రాజాజీ) మారారు. 1953 లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు శ్రీ ప్రకాశం ముఖ్యమంత్రిగా వచ్చారు. మద్రాసు నేపథ్యమన్నపై ఆయన మంత్రివర్గం పతనమైనతర్వాత 1954 లో శ్రీ గోపాలరెడ్డి ముఖ్యమంత్రి అయినారు. ఆ తర్వాత తెలంగాణాబిల్లులు చేరి, ఆంధ్రప్రదేశ్ అవతరణతో శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చారు. ఆయన ఆ పదవిలో మూడేళ్లు అయినా ఉండక పూర్వమే అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులుగా ఆహ్వానింపబడి, శ్రీ సంజీవయ్య ముఖ్యమంత్రి అయినారు. 1962 లో పీ రిడ్డరి మధ్య పదవులు మారాయి. శ్రీ సంజీవరెడ్డి తిరిగి ముఖ్యమంత్రి పదవిని చేపట్టగా శ్రీ సంజీవయ్య అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులయ్యారు. ఈమార్పు జరిగిన సంవత్సరమన్నర అయింది. తిరిగి రాష్ట్ర నాయకత్వంలో మార్పుల సూచనలు కానవస్తున్నాయి. ఈ అవకాశం కామరాజ పథకం ద్వారా లభిస్తున్నది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి పేరు, పదవీత్యాగం చేస్తున్న పెద్దలతోటి జాబితాలో లేకపోయినా, త్వరలోనే వెలువడనున్న రెండవ జాబితాలో ఆయన పేరు ఉండడం తథ్యమని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి.

ఈవిధంగా రాష్ట్రనాయకత్వంలో పదేపదే మార్పులు జరగడం రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి ఆటంకంగా ఉందని హైదరాబాదులోని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి. ఒక మంత్రివర్గం పూర్తికాలం అధికారంలో ఉంటే అభివృద్ధి పథకాలు చురుకుగా అమలు జరిగి సత్ఫలితాల నివ్వగల వంటున్నారు. ప్రధాని శ్రీ నెహ్రూ పదవీత్యాగం చేయుంటే పెద్దల రెండవ పేర్ల జాబితాను సిద్ధంచేసే టప్పుడు ఈ సంగతిని కూడా దృష్టిలోఉంచుకోవడం అవసరమని వాదిస్తున్నారు. (ఇ.పి.ఎ)

హోంగార్డు దళాలు

క్లిష్ట సమయాలలో ప్రజలు ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కొనేట్లు చేయడంలో హోంగార్డు దళాలవంటి క్రమశిక్షణగల స్వచ్ఛంద సంస్థలు ప్రముఖపాత్ర వహిస్తాయి. —సం]

గత అక్టోబరులో కమ్యూనిస్టు చైనా మనదేశ ఉత్తర సరిహద్దులను ఉల్లంఘించింది. ద్రోహబుద్ధితో ఇది మన భూభాగంపైకి వచ్చి, దురాక్రమణ జరిపింది. మనం స్వాతంత్ర్యం పొందాక, సామ్రాజ్య విస్తరణనూ, తమ సిద్ధాంతాల వ్యాప్తినీ కాంక్షించే ప్రబలమైన పైనికశక్తి గల శత్రువులో ప్రత్యక్షంగా అపకటిత యుద్ధానికి దిగవలసివచ్చింది. ఉత్తరాన మన పొరుగునవున్న దేశంనుంచి మనకు వాటిల్లిన ఈ ప్రమాద పరిస్థితిప్రభావం మన పౌరుల నిర్వర్తించవలసిన బాధ్యత లేమిటి? వారి కర్తవ్యమేమిటి? భారతప్రజ్ఞ చాలా పెద్దది. అవిషయం అదే చూసుకుంటుందనుకొని కానీ, లేక మన మిత్రరాజ్యాలవారు సహాయం చేస్తున్నారను కొనికానీ మనం సంతృప్తిజెంది ఉండవలసిందేనా? ఈ ప్రశ్నకు సమాధానం స్పష్టంగా తెలిసిందే. ఏ ఆధునిక యుద్ధంలో కూడా పౌరులపూర్తి తోడ్పాటు లభించనిదే పరాజయం సాగించడానికి వీలుండదు. కాబట్టి మనం పరిస్థితులను కేవలం గమనిస్తూనే ఉండిపోలేము. యుద్ధంచేసే విధానాలలో మొదటి ప్రపంచయుద్ధానాటికివున్న పరిస్థితులకూ, రెండవ ప్రపంచ యుద్ధం నాటికివున్న పరిస్థితులకూమధ్య చాలా మార్పు వచ్చిందనే సంగతి అందరికీ తెలిసిందే. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో విమానాల పరిమితమైన ప్రయోగాలవల్ల పౌరజనాభాకు భారీనష్టం సంభవించేదికాదు. కాని, రెండవ ప్రపంచ యుద్ధంనాటికి వైమానిక కదనరంగంలోనంతో అభివృద్ధి జరిగింది. విమానాలద్వారా శత్రువుల పట్టణాలపై బాంబులు వేయడం వంటి విధ్వంసక కార్యాలు జరపడానికి సాధ్యమైంది. శక్తివంతమైన అస్త్రాలు వినియోగంలోకి వచ్చాయి. తరువాత అత్యంత శక్తివంతమైన అణుబాంబు కనిపెట్టబడింది. విచక్షణారహితంగా పౌరులనూ, ఆస్తిపాస్తులనూ నాశనంచేసి పౌరజీవనానికి విఘాతం కలిగించి, ప్రజలలో స్థైర్యతను శక్తిని నశింపజేసే ఉద్దేశంతోనే ఇవన్నీ సృష్టించబడినవి.

ఆధునిక కాలంలో యుద్ధంవచ్చే ఏ దేశమైనా ఒక బృందంగా వ్యవహరిస్తుంది. కాగా దేశంలోని ప్రతి సాధారణ వ్యక్తి కూడా ఈ బృందం సభ్యుడే. ప్రతి పౌరుడూ యుద్ధకృషిలో పాల్గొన్నప్పుడే నిశ్చయంగా విజయం సిద్ధిస్తుంది.

అందుచేత ప్రజలలో ఈ విధమైన చైతన్యాన్ని కలిగించడం అవసరం. అత్యవసర పరిస్థితులోవున్నవారు తప్ప, జాతీయ సేవా కార్యక్రమాల నిమిత్తం ప్రభుత్వం నెలకొల్పే స్వచ్ఛంద సంస్థలలో చేరడం ప్రతి పౌరుని కర్తవ్యం.

ఇటువంటి స్వచ్ఛంద సంస్థలలో "హోంగార్డు" దళం ఒకటి. "హోంగార్డ్" దళంలోనే ఏమిటి? సాధారణ ప్రజలకు దీనివల్ల ఏం ప్రయోజనం కలుగుతుంది? అనే విషయాలను మనం తెలుసుకోవడం అవసరం. శాంతి భద్రతల పరిరక్షణలోనూ, అగ్ని ప్రమాదాలవంటి సందర్భాలలోనూ, వైద్య సేవలోనూ సహాయపడడానికిగాను శిక్షణ పొందిన పౌర సిబ్బంది దళాల అవసరం శాంతి కాలంలో కూడా ఉంటుంది. ప్రకృతి దుర్ఘటనలవల్లా, తదితర కారణాలవల్లా ఉత్పన్నమయ్యే సమస్యలను ఎదుర్కొనడానికై తగు శిక్షణను ఈ దళ సభ్యులకు ఇస్తారు. హోంగార్డ్ ఉద్యమానికి 1946 వ సంవత్సరంలోనే బొంబాయిలో జీజామాత జరిగింది. బొంబాయిలో మత కలహాలు చెలరేగిన సందర్భంలో ఈ దళం వారు అనుపమానమైన సేవ చేశారు. తరువాత క్రమంగా బీహార్, పంజాబు, ఉత్తర ప్రదే

ఆడంబరం తగ్గవలసిన మాట వాస్తవమే

తమ ఇంటిముందు సత్యాగ్రహానికి వచ్చిన గోరాతో ముఖ్యమంత్రి ఏకీభావం

హైదరాబాద్, సెప్టెంబరు 5: సర్వోదయ నాయకుడు శ్రీ గోరా రామచంద్రరావు (గోరా) నేడు ముఖ్యమంత్రి నివాసము మాంకొని శాసన సభ్యుల వసతి గృహానికి మారి ఆడంబరము తగ్గించుకోవలసిందిగా కోరుచూ శ్రీ నీలం జీవరెడ్డి అధికార నివాసము గ్రీన్‌లాండ్స్ ముందు సత్యాగ్రహము ప్రారంభించారు.

శ్రీగోరా వెంట ముగ్గురు స్త్రీలతో సహా మరో తొమ్మిది మంది సత్యాగ్రహులు వున్నారు. వారు శ్రీయుతులు కావా, నెదిరి రంగారెడ్డి, పరమారి వెంకటుత్సం; శ్రీమతి కేషయ్య, గుళ్ళపల్లి రామబ్రహ్మం గ్రామతులు పరస్వతి (శ్రీ గోరాగారి భార్య), శకుంతలమ్మ, సామాజ్యమ్మ.

చెరువుకట్ట దగ్గరి లిబర్టీ టాకీసునుండి బయలుదేరి సత్యాగ్రహులు నివాసాయం రోడ్డు, సోమాజీ గూడా, సంజీగుట్ట మీదుగా ఉదయం 9 గంటలకు బేగంపేట చేరారు. గ్రీన్‌లాండ్సుకు కొద్దిగజాల దూరంలోనే వారిని పోలీసు ఆసిస్టెంటు కమిషనరు శ్రీ జి. రాఘవరెడ్డి అటకాయించారు.

'గ్రీన్‌లాండ్సు'కు చేరే రాస్తాలో కీలక స్థానాలన్నింటిలో మఫ్టీలోవున్న పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సరిగా 9–30 అకు తాము ముఖ్యమంత్రి నివాసముముందు సత్యాగ్రహము చేయనున్న విషయాన్ని ముఖ్యమంత్రికి వ్రాసివున్నట్లు పోలీసు ఆసిస్టెంటు కమిషనర్‌కు చెప్పి తమని గ్రీన్‌లాండ్సు గేటు వరకు వెళ్లనిమ్మని అడిగారు. శ్రీ గోరామరో కొత్త సత్యాగ్రహిని నిరోధించారు. కాని ముగ్గురుస్త్రీలు, మరో నలుగురు సత్యాగ్రహులు గేటు చేరుకొని అడ్డుకడితిష్టవేశారు. గ్రీన్‌లాండ్సులోకి ఎవరినీ వెళ్లనివ్వలేదు కాబట్టి గ్రీన్‌లాండ్సులో వున్న డాక్టర్ నాయక్ వెళ్లటానికి ప్రయత్నించగా సత్యాగ్రహులు అటకాయించి కారుకు అడ్డంగా కూర్చున్నారు పోలీసులు బలవంతముగా సత్యాగ్రహులను తొలగించడానికి ప్రయత్నించారు. ఆడవారిని తొలగించడానికి ఆడ పోలీసులను పిలిపించారు ఈ సందర్భములో ఆడపోలీసులు శ్రీమతి కేషయ్యని, మిగిలిన ఇద్దరు స్త్రీలను బక్కకు ఈడ్చవలసి వచ్చింది. సత్యాగ్రహులు చీరలు బురదనీటితో మాలిన్యమైనాయి. ఆ తరువాత పోలీసులు సత్యాగ్రహులను మందపేసి గేటు మీదనికి రాకుండచేశారు. అక్కడ కూర్చొని సత్యాగ్రహులు నినాదాలు చేస్తూ శాంతియోతాలు పాటించం ప్రారంభించారు.

ఇది పబ్లమ్మా వుండగా ముఖ్యమంత్రి తమ ప్రతినిధుల్ద్వారా గోరాకు కబురు పంపారు. గోరావెళ్లి ముఖ్యమంత్రితో 45 నిమిషాలేపు మాట్లాడారు. ఆర్థికమంత్రి శ్రీ కామ బ్రహ్మానంద రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్ జీ అక్కడనేవున్నారు.

ముఖ్యమంత్రిని కలుసుకున్నతరువాత శ్రీ గోరా బయటకువచ్చి, తమ అనుచరులకు ని వరాలు తెలియజేసి, వారితో సంప్రదించి ఈ క్రింది ప్రకటనచేశారు: "ప్రజా ప్రతినిధులకు ఆడంబరము పనికిరాదని ముఖ్యమంత్రి కూడా భావిస్తున్నారు. అయితే ఇది అఖిల భారత స్థాయిలో ఒకేరకముగా జరగాల్సిన విషయం అని వారి అభిప్రాయంగా వుంది.

ప్రజాప్రతినిధులకు ఆడంబరము కూడదనే విషయంలో మాతో ఏకీభవించినందుకు శ్రీ సంజీవరెడ్డికి మా వందనములు తెలుపుతున్నాము. అయినా మేము ప్రారంభించిన ఈ ఉద్యమం వారికోరిక నెరవేరటానికి దోహదము కాగలదని మా నమ్మకము. శుభపరిణామము చేసినందుకు ప్రభాకర్‌జీకి మా కృతజ్ఞత."

ఈ ప్రకటన చేసినతరువాత శ్రీ గోరా తమ 9 మంది అనుచరులతో గేటుదగ్గర సత్యాగ్రహం ప్రారంభించారు. పోలీసులు వారిని అటకాయించి గేటు దరిదాపులకు రానివ్వలేదు.

దరిమిలా గ్రీన్‌లాండ్సులో పత్రికా ప్రతినిధులు కలుసుకున్నప్పుడు ముఖ్యమంత్రి ఇలా చెప్పారు: "ఆడంబరము పనికిరాదనేవిషయంతో అంగీకరిస్తాము. మాకు ఇంతపెద్ద బంగ్లా అవసరమేలేదు. కార్యాలయానికి ఒక గది, పడకగది ఒకటివున్న చిన్నఇల్లు వుంటే చాలు వాకు ప్రజాసంపదను కూడా గమనించవలసి వుంది, వాస్తవానికి కొద్దిరోజుల క్రితమే ఆర్థికమంత్రి వాకో చిన్నఇల్లు కావాలని చెప్పాము. ఈ విషయంలో శ్రీ గోరా ఆలోచన వా ఆలోచ ఒకేరీతిగా వున్నాయి. వారి కుటుంబాన్నిబాగావెరుగున్నాను. సంస్కారముగల కుటుంబమువారిది, వారంటే వాకు ఎంతో గౌరవము వుంది. నా అతిథిగృహములో వుండే సత్యాగ్రహము చేసుకోవడానికి వద్దనుకోను. ఇది కార్మికవాకుల సత్యాగ్రహము బోలివున్నది. ఈ సమస్యను ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, వినోబాభావేలతో సంప్రదించి దేశవ్యాప్తముగా ఒక పద్ధతిని అనుసరించవచ్చును. ఇల్లు పెద్దదైనంతమాత్రాన అందులో వుండే వ్యక్తి ప్రతిష్ఠ పెరగదు. శ్రీ నెహ్రూ పార్లమెంటుసభ్యుల నివాసాలలోవున్నా, ప్రస్తుతం అధికారి నివాసములో వున్నా ప్రజలపై వలుకు బడిలో ఏమీ మార్పు వుండదు."

సిద్ధాంతముకో తేడా లేనందున సత్యాగ్రహమును విరమించవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ గోరాను కోరారు.

కాశ్మీర్ భూకంప బాధితులు

బ్రిటన్, అమెరికాల సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: కాశ్మీర్ భూకంప బాధితులకు బ్రిటన్, అమెరికాలను చి మందులు, బట్టలు, ధనం సహాయంగా అందుతున్నాయి.

లండన్లోని వృద్ధులకూ, కాందిశీకులకూ సహాయంచేసే సంస్థ ప్రతినిధి బట్టలు పంపిస్తున్నామనీ, మందులకు కొంత మొత్తం మంజూరు చేస్తున్నామనీ అన్నారు.

అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ ప్రధానమంత్రికి ఒక జాబు వ్రాస్తూ భూకంప బాధితులకు అమెరికా ప్రజలతరఫున సానుభూతి వెల్లడించి, సహాయ కార్యక్రమానికుగాను రూ. 25000/- లకు ఒక చెక్కునుకూడా అందజేశారు.

ఈ భూకంపానికి గురియైన ప్రదేశాలలో ఇంతవరకూ 79 కళేబరాలుబయటపడినట్లు ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కాశ్మీర్ శాసనసభలో చెప్పారు. నష్టం వివరాలు సేకరించటానికీ, బాధితులకు సహాయం చేయటానికీ జరుగుతున్నదనిని ఆయన వివరించారు.

వేళకురాని మంత్రికి మందలింపు

న్యూఢిల్లీ, సెప్టెం 4: మధ్యాహ్నం నిరామయయానంతరం సభ తిరిగి సమావేశమైనప్పుడు మంత్రులు లెవ్వరూ హాజరు కావడం రాజ్యసభ నేడు పదినిమిషాలసేపు వాయిదా పడింది. (ప్రస్తుత సమావేశంలో ఈ విధంగా జరగటం ఇది రెండవసారి.

తర్వాత ఉపరాష్ట్రపతి శ్రీమతి వైలెట్ ఆల్వా సభకు హాజరు ప్రతిష్టలుఉన్నాయనీ మంత్రులు సభ కివ్వాల్సిన గౌరవాన్ని తప్పక యివ్వాలనీ మంత్రులను మందలించారు.

విద్యా, శాస్త్ర పరిశోధనల మంత్రి ప్రొ. హుమయూన్ కబీర్ ప్రతిపాదించిన బిల్లుపై సభ చర్చ జరుపుతున్నది. సభ మధ్యాహ్నం 2½ గంటలకు తిరిగి సమావేశమైనప్పుడు తాము రాలేకపోయామని అది ఉద్దేశ పూర్వకంగా చేసిన పనికాదనీ తమ అలస్యంవల్ల ఇబ్బందిని కల్గించినందుకు క్షమించవలసిందనీ పార్లమెంటు మంత్రి శ్రీ కబీర్ అధ్యక్ష పీఠంలో ఉన్నవారిని కోరారు.

తమ చేతిగడియారం రాజ్యసభలోని గడియారం సూచించే కాలాల్లో స్వల్ప వ్యత్యాసం ఉన్నదని మంత్రి తెల్పారు.

ఈ పరిస్థితి మళ్లా జరుగరాదని ఉపరాష్ట్రపతి హెచ్చరించారు.

శాస్త్రపరిశోధన మంత్రిపట్ల తప్పుగా తీర్మిచేతిగడియారం ఉన్నందుకు శ్రీ భూపేష్‌గుప్తా ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు.

పెకింగ్‌కు భారత ప్రత్యుత్తరం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: చైనా–భారత సరిహద్దుల్లో కేంద్ర రంగంలోని బారాహోతిపై చైనాదురుతున్న పాచికి భారత ప్రభుత్వం తన ప్రత్యుత్తరాన్ని పంపించింది.

బారాహోతి ప్రాంతాన్ని భారతీయులు అతిక్రమించారంటూ చైనాప్రభుత్వం ఆగస్టు 29 న భారత్‌కు ఒక అభిశోషణను అందజేసింది. అంటే బారాహోతి చైనా ప్రాంతంగా చైనా నిరూపిస్తున్నది.

చైనాప్రభుత్వం ఈ వాదాన్ని భారతప్రభుత్వం తన ప్రత్యుత్తరంలో తిప్పికొట్టినట్లు తెలుస్తున్నది.

జైసుఖ్‌లాల్ హాథీకి కేంద్ర కార్మికశాఖ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: కేంద్ర సహాయమంత్రిగా వుంటున్న శ్రీ జైసుఖ్‌లాల్ హాథీకి కేంద్ర కార్మికశాఖగూడా తాత్కాలికంగా అప్పగించబడింది.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: వీఫా అధ్యక్షురాలైన సమాచార మంత్రి శ్రీ చవన్ చేసి వున్న ప్రకటనపై లోక్‌సభలో చర్చకు సభాపతి అనుమతించారు. అయితే ఇందుకు ఇంకా తేదీ నిర్ణయం కాలేదు.

బొకారో ప్రాజెక్టు

భారత్‌చే వేరే ఏర్పాట్లు: త్వరలో ప్రకటన

నెహ్రూ లేఖపై అమెరికా మౌనం

న్యూఢిల్లీ, సెప్టెం 4: బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి భారతదేశం కృతనిశ్చయం చేసుకున్న సంగతిని పునరుద్ఘాటిస్తూ ఉక్కు, భారీ పరిశ్రమలమంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం పార్లమెంటులో ప్రకటన చేయనున్నారు.

నేడే కొద్దిరోజుల్లో వారీప్రకటనచేస్తారు.

ప్రకటనలో శ్రీసుబ్రహ్మణ్యంఅమెరికా తన సహాయం గురించి కల్పితమైన మాట యివ్వనందున భారత్ ఈ ఫ్యాక్టరీ ఏవిధంగా నిర్వహించాలనుకుంటున్నదో నిర్ణయించుకున్నదు. అమెరికా కాకు చేసిన అభ్యర్థనను భారత్ ఉపసంహరించుకొని గోరుతున్నదని శ్రీ నెహ్రూ ఇటీవల బొకారో ఫ్యాక్టరీ విషయమై శ్రీ కెనెడీకి వ్రాసిన లేఖనుగురించికూడా వారు క్రస్తావిస్తారు.

అమెరికా కాంగ్రెసు ఇంతవరకు ఆంగీకరించకపోవటంవల్ల కలిగిన నష్టమేమీ లేదనీ అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు. అమెరికా చెప్పకోనక్షణంలో ఈ ప్రాజెక్టును నిర్వహించటానికి భారత్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లను గూర్చి ఆలోచిస్తున్నది. భారత్ – అమెరికా సహకార చిహ్నంగా అమెరికా ఉక్కు నిపుణులు తమ సమక్షంలో ఈ ఫ్యాక్టరీని నిర్మించి పెడితే భారతదేశం చాలా సంతోషిస్తుంది. అమెరికా ఉక్కు కంపెనీలన్నీ చేరి ఈ ఫ్యాక్టరీని నిర్మించినా అమెరికా ప్రభుత్వమే ఆర్థికసహాయం చేయవలసి ఉంటుంది బొకారో ఫ్యాక్టరీకి అవసరమైన విదేశీ ద్రవ్యాన్ని తృతీయ ప్రణాళికావనరాలలో చేర్చారు.

ప్రణాళికలోని విదేశీ ద్రవ్యావనరాలు సుమారు రు 2,500 కోట్లు. అందులో భారత బుణదాతలసంస్థ ఏటా సగటున 10,000 లక్షల డాలర్లు (సుమారు రు 475 కోట్లు) యిస్తున్నది. భారత్ ఈ సహాయాన్ని యిప్పుడు బొకారో ఫ్యాక్టరీ నిమిత్తం వినియోగిస్తుంది.

బొకారో ఫ్యాక్టరీ విషయమై ఇదివరలో తాము చేసిన అభ్యర్థనను ఉపసంహరించుకొవ గోరుతున్నామని ప్రధాని శ్రీ కెనెడికి లేఖ వ్రాసినట్టు వచ్చిన వార్తలపై వ్యాఖ్యానించటానికి నేడు వాషింగ్టన్‌లోని అమెరికా దేశీయాంగశాఖ ప్రతినిధి, శ్రీ రిచర్డ్ ఫిలిప్స్ నిరాకరించారు.

రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు

మద్రాసు, ఆగస్టు 5: ఆంధ్రప్రదేశ్ సమాచారశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారు నిన్నసాయంత్రం ఇక్కడికివచ్చారు. నగరంలో రెండురోజు వుంటారు.

విరుదునగర్, సెప్టెంబర్ 5 విరుదునగర్ నరుప్పుకొట్టై రైలుమార్గానికి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నేడు ప్రారంభోత్సవముచేశారు.



పదవీత్యాగంచేసిన ఆరుగురు కేంద్రమంత్రులకు ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు సంఘంవారు సన్మానంచేసి, [illegible] ప్రదేశ్‌లో జరిగిన బహిరంగసభలో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రసంగించారు. శ్రీ గోపాలరెడ్డిగారినికూడా వేదికమీద చూడవచ్చు.

'శ్రీ' అకలంక దేశభక్తుడు: ధన్యజీవి

అలాంటి వ్యక్తి దొరకడం దుర్లభమని రాజధాని స్మారక సభలో జోహార్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 4:

'స్వర్గీయ శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అకలంక దేశభక్తుడు. ఆయన జీవితము రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక ప్రముఖస్థానము కలిగియున్నది. ఆయన ధన్యజీవి స్నేహమలోనేగాక సంఘర్షణలోకూడా ఆయన అత్యంత ప్రేమపాత్రుడు. ఆంధ్రరాజకీయాలలో అంతటి మహత్తరపాత్ర వహించిన గొప్ప వ్యక్తి మనకు మళ్లీ లభించడము కష్టం' అని పలువురు ప్రముఖ నాయకులు నేటి సాయంత్రం గాంధీభవన్‌లో జరిగిన ఒక సంతాపసభలో శ్రీ అల్లూరికి జోహార్లు అర్పించారు.

శ్రీ అల్లూరి అస్తమయానికి సంతాపము తెలుపడానికిగాను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘము, నగర కాంగ్రెసు సంఘముల ఆధ్వర్యాన గాంధీభవన్‌లోని ప్రకాశం హాల్లో సభ జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ అల్లూరి ఆకస్మిక మరణానికి ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ దుఃఖసాగరంలో మునిగివున్న వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ సభలో తీర్మానము చేయబడింది. కీర్తిశేషుని గౌరవార్థము సభికులందరు రెండు నిమిషాలులేచి నిలబడి మౌనాన్ని పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

వేదికపై శ్రీ అల్లూరి చిత్రాన్ని పూలమాలతో అలంకరించి వుంచారు. పిన్నలకు, పెద్దలకు కూడా ఆదర్శప్రాయముగా దేశముకోసము కృషిచేసిన శ్రీ అల్లూరి చిత్రపటాన్ని గాంచి పలువురు సభికులు ఉద్విగ్న హృదయంతో నమోవాకాలు పలికారు. సభకు ఒక్క కాంగ్రెసువాదులే గాకుండా ఇతర పక్షాలవారు కూడా వచ్చారంటే శ్రీ అల్లూరి ఎంతటి అజాత శత్రువో రూఢవు అవుతున్నదని ఒక మిత్రుడు వ్యాఖ్యానించారు.

శ్రీ అల్లూరికి జోహార్లు అర్పించుతూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, పరిషత్ అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు, మాజీమంత్రి శ్రీ వల్లూరి బసవరాజు, పశ్చిమ గోదావరికి చెందిన శాసనసభ్యుడు శ్రీ తాన్నేటి వీరరాఘవులు, ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కమూనిస్టు శాసనసభ్యుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రసంగించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శ్రీ అల్లూరికి జోహార్లు అర్పిస్తూ ఇలా అన్నారు: "శ్రీ అల్లూరిది 30 ఏళ్ల దేశసేవ. ఆయనతో వాకు ఎన్నోసంవత్సరాలుగా పరిచయంవుంది. వెల్లూరు జైలులో నేనూ, ఆయన కలిసే వున్నాము. ఆ రోజుల్లో అక్కడ ఒక వంద మంది డిటెన్యూలు వుండేవారు. అందులో డాక్టరు పట్టాభి, కాళేశ్వరరావు, కామరాజు లాంటి కాంగ్రెసువారు ఒకడజను మంది మాత్రమే వుండేవారు. శ్రీ అల్లూరి అతివాదులలో అతివాది. ఆయన సుభాష్‌చంద్రబోసు నాయకత్వాన్ని అనుసరించేవాడు. కమ్యూనిస్టులు ప్రజాయుద్ధ నినాదము లేవనెత్తినప్పుడు, నేను ఆ నినాదము దేశద్రోహకరమైనదని వాదిస్తూవుండేవాడిని. అల్లూరికూడా అంగీకరించారు. అయితే జైలోల్లో నిర్బంధములో వున్నప్పుడు ఈ విషయాలు బహిరంగంగా చెప్పడము మంచిదిగాదని విడుదల అయిన తరువాత తాము కమ్యూనిస్టుపార్టీని ఈ తప్పుడు పదార్థాలపై లప్పించుతానని ఆశ్వాసన అన్నారు. శ్రీ అల్లూరి జైలునుండి విడుదల అయిన పిమ్మట కమ్యూనిస్టు నాయకులతో చర్చించారు. కాని వారిని ఒప్పించ లేకపోయినందున అల్లూరికమ్యూనిస్టుపార్టీకి రాజీనామా ఇచ్చి బయటకు వచ్చారు. అదివరకు కూడా ఆయన కాంగ్రెసు సభ్యుడే. కాని ఆ రోజుల్లో కమ్యూనిస్టులు కూడా కాంగ్రెసు సభ్యులుగా వుండేవారు. 1945 నుండి శ్రీ అల్లూరి నూటికి నూరుపాళ్ళు కాంగ్రెసువాదిగా వున్నారన్న మాట. 1940 కు పూర్వము ఆయన పశ్చిమ గోదావరిజిల్లా. ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెసుకు అధ్యక్షులుగా పనిచేశారు. నేను కూడా ఆ సమయంలో అనంతపురం జిల్లా యువజన కాంగ్రెసుకు అధ్యక్షులుగా వుండేవాడిని. మా ఇద్దరి పరిచయం స్నేహం ఈ నాటిది కాదు. అంతమాత్రాన శ్రీ అల్లూరి చెప్పినది నేను, నేను చెప్పినది ఆయన నూటికి నూరుపాళ్ళు అంగీకరించారనుకోకూడదు అదీ లేదు. అలా జరగడము సాధ్యముకాదు. నేను, శ్రీ అల్లూరి కలసి శ్రీ కళా వెంకటరావు, పళ్లంరాజుగార్లతో చేదించిన ఘట్టాలు వున్నాయి. వ్యక్తులున్న తరువాత అభిప్రాయ భేదాలు వస్తాయి. కాని వాటిని గౌరవతగ్గకుండ తలు చేయడము తగదు.

'ఆయన జైల్లోవున్నప్పుడు ఆయన కుటుంబము ఎన్నికష్టాలు పడినదో నాకు తెలుసు ఆయన సతిమణి శ్రీమతి అన్నపూర్ణమ్మ మహా సాధ్వి. కష్టాలను దిగమింగి పిల్లలను పెట్టుకొని అన్నీ భరించింది. కష్టాలను ఆమె నూటికి నూరుపాళ్ళు భాగస్వామిగావుండి భరించింది.

'ఆయనకు మొట్టమొదటిసారి 1958 లో బబ్బు చేసింది. అప్పుడు నేను తిరుపతిలో వున్నాను. వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు నాకు డాక్టరుపట్టము ప్రసాదించిన రోజు అది. ఇంతలో ఢిల్లీనుండి ఫోను వచ్చిందన్నారు. ఫోనులో శ్రీ ఢేబరుగారు నూట్లాడారు. అల్లూరికి జబ్బుచేసిందనీ, రక్తము కక్కుతున్నారనీ, వెంటనే బయలుదేరి రావలసిందనీ శ్రీ ఢేబరు అన్నారు. వచ్చేటప్పుడు శ్రీమతి అన్నపూర్ణమ్మనుకూడా తీసుకొని రమ్మన్నారు. వ్యవధిలేనందున నేను వెంటనే నరసారి మద్రాస్‌వెళ్లి నేను ఢిల్లీ వెళ్లాను. ఊపిరితిత్తులలో రంధ్రము ఏర్పడిందనీ, రక్తములో పంచదార చేరిందనీ అన్నారు. విశ్రాంతికోసము శ్రీ అల్లూరిని కాశ్మీరు పంపాము. ఆ పిమ్మట విదేశాలలో కూడా ఆయన చికిత్స పొందారు. జబ్బు నయమైందనుకున్నాము ఊపిరితిత్తులకు సంబంధించిన జబ్బుమాత్రం పోయింది. అయితే దురదృష్టవశాత్తు మూత్రపిండము జబ్బు ప్రారంభమైంది, రెండు 'కిడ్నీలు' చెడిపోయాయని డాక్టర్లు చెప్పారు: శ్రీ అల్లూరి వెల్లూరులో చికిత్స పొందుతున్నప్పుడు నేను వెళ్లి చూచాను. అప్పుడే డాక్టర్లు చెప్పారు. అరునెలలుకంటే శ్రీ అల్లూరి జీవించడన్నారు. అప్పటి మా వైద్యశాలల డైరెక్టరు మేజరు కె. యస్, రావుకూడా అదే అన్నారు.

గత 4, 5 రోజులుగా నేను శ్రీ అల్లూరివద్దకు వెళ్తూతూ వున్నాను, వాతో రాజకీయాలు మాట్లాడటము ప్రారంభించాడు నేనే వద్దని వారించాను. మొట్ట ఆరోగ్యము బాగుపడుకోమన్నాను. చిన్న మధ్యాహ్నము 12–20 గంటలకు అప్పు తినండి పోను వచ్చింది వెంటనే రమ్మనమని సెక్రటేరియేట్ నుండి సరసారి అప్పుతికి వెళ్లాను. ఆసమయములో శ్రీ అల్లూరి పడుతున్నబాధ చూస్తుంటే, భరించలేనంతగా వున్నది. చివరిక్షణము వరకు మృత్యువుతోపోరాడి చివరకు 1–50 గంటలకు శ్రీ అల్లూరి కను మూశారు. శ్రీ అల్లూరి ధన్యజీవి. జీవితాశయము సాధించాడు. స్వరాజ్యము, స్వరాష్ట్రము సాధనలో భాగస్వామి ఆయన. అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శిస్థాయి అందుకున్నారు. ఆతని చరిత్ర ఘనమైనది. సంపూర్ణమైనది. ఇంత చిన్నవయస్సులో శ్రీ అల్లూరి పోవడము విచారకరము. ముఖ్యముగా ఆయన మదుపరి తల్లిదండ్రుల గోడు వర్ణనాతీతము.

ప్రకాశము, పట్టాభి మొదలైన వారు మొదటితరము వారు. కళావెంకట్రావు, పళ్లంరాజుగార్లు రెండోతరమువారు. శ్రీ అల్లూరి, మాదోట్లు మూడవ తరానికి చెందినవారము ఇప్పుడు మూడోతరమువుండికూడా రాలిపోవడము ప్రారంభించింది. ఇది దురదృష్టకరము. నేడు మన నేతృత్వము లేదు. దుఃఖసాగరములోవున్న ఆయన కుటుంబానికి మన సానుభూతి అందజేయడము మినహా చేయగల్గిందేమున్నది?

అల్లూరిని నిజమైన స్నేహితుడుగా శ్రీ వి. బి. రాజు సభావర్ణించారు. ఆయనతో కలిసి పనిచేయడము లోనేగాక, ఆయనను ప్రతిఘటించడము కూడా ఎంతో హార్దదాయకమైనదని శ్రీ వి. బి. రాజు అన్నారు. చిన్నవారిగా శ్రీ అల్లూరి అభ్యుదయ కరమైన భూసంస్కరణలు అవసరమని దృఢముగా వాదిస్తుండేవారని నదీజలాల సమస్యపై ఆయన ఏకాగ్ర దీక్షతో కృషిచేశారనీ, ఆంధ్రప్రదేశ్ నిర్మాణములో ఆయన ఒకరని శ్రీ వి. బి. రాజు రన్నారు. విస్తృత రూపములో అవతరించనున్న రాష్ట్రానికి అభ్యుదయకరమైన, సుస్థిరమైన నాయకత్వాన్ని ప్రాప్తింప చేయడానికై శ్రీ సంజీవరెడ్డి తొలి ముఖ్యమంత్రిగా ఎన్నిక కావడానికి దోహదము చేసారి అల్లూరియే అని శ్రీ వి. బి. రాజు అన్నారు అల్లూరి పోలి రాజకీయ నాయకులు చాలా అరుదు అని ముఖ్యమంత్రి అన్నారు. ఆయనకున్న విజ్ఞత; త్యాగ నిరతివల్ల ఆయన అధునిక భారత అగ్రనాయకులలో ఒకరు కావలసినదని శ్రీ వి. బి. రాజు అన్నారు. అతికారాన్ని నెరపాలనే కాంక్షఒక్కటే ఆయన మహోజ్వల రీతులోని కళంకమని శ్రీ వి. బి. రాజు అన్నారు అల్లూరి సంస్కరణార్థం చిరకాలము నిలచేవని ఏదో నా తలపెట్టడము సమంజసమని శ్రీ వి. బి. రాజు సూచించారు.

శ్రీ అల్లూరి ఒక శిత దేశభక్తుడనీ, వ్యక్తిగత సుఖశాంతులను త్యజించి ప్రాణము గాపించిన రాజకీయవాది అని శ్రీ మీర్‌అహమ్మద్ ఆలీఖాన్ ప్రశంసించారు.

అల్లూరి జన్మతః యుద్ధవీరుడనీ, తనకు ప్రేమపాత్రమైన లక్ష్యానికై దృఢ సంకల్పముతో పోరాడే పౌరుష్యము కలవాడనీ, ఎదుటవారికి నవ్యచెప్పకల నక్తనీ, అందరితో మైత్రి నెరపగల సహృదయుడనీ, స్వయం కృషితో పైకివచ్చిన ప్రతిభాశాలియనీ, విశాలాంధ్రనిర్మాణంలో ఆయన ఒకరనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి జోహార్లు అర్పించారు.

శ్రీ అల్లూరి మృతిపట్ల తదితర ఉపన్యాసకులతోపాటు విదర్భాన్ని వ్యక్తముచేస్తూ సోషలిజంలో ఆయన విశ్వాసము చెదరలేదనీ, నుందరోవ పదనములో అందరినీ మిత్రులుగా చేసుకోగలవాని శాసనసభ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు జోహార్లు అర్పించారు. శ్రీ టి. వి. రాఘవులు (ఎం. ఎల్. ఎ.) గూడా పని గించారు.

శ్రీ అల్లూరి పెద్దకర్మ

హైదరాబాద్, సెప్టెంబరు 5: శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు 12 వ రోజు కర్మ సెప్టెంబరు 14 న జిన్నూరులోజరుగుతుందనీ వారి కుమారుడు శ్రీ సుభాష్‌చంద్రబోసు తెలియజేసున్నారు. ఎల్లుండి ఉదయం అస్థిసంచయనం జరిగితే బాగుంటుందని వారు పేర్కొన్నారు. ఎల్లుండే కర్మ ప్రారంభిస్తారు. శ్రీ అల్లూరి అస్థికలు గంగా, గోదావరి, కృష్ణా నదులలో కలుపుతారు.

బెంగుళూరు విమాన కర్మాగారంలో ఉత్పత్తి

సంవత్సరంలో రెట్టింపైనట్లు రఘురామయ్య ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5: బెంగుళూరులోని హిందూస్థాన్ విమాన కర్మాగారంలో 1961–62 లో 7 కోట్ల 55 లక్షల రూపాయల విలువ గలదిగా జరుగుతున్న ఉత్పత్తి 1962–63 నాటికి 14 కోట్ల 67 లక్షలు దాకా పెరిగిందని రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ రఘురామయ్య నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఈ సందర్భంలో ఆయన దేశంలో హెలికాప్టర్ కార్మాగారం నిర్మాణం విషయమై వచ్చిన ప్రశ్నలకు గూడా సమాధానం చెప్పారు. బెంగుళూరులోను, కాన్పూర్‌లోను వున్న నిలుబాట్లను, సౌకర్యాలను పరిశీలించిన అనంతరం ఈ ఫ్యాక్టరీ నిర్మాణం విషయమై నిర్ణయం జరుగుతుందని అన్నారు. ఒకక్రొంచెం కంపెనీ సహాయంతో ఈ కర్మాగారం నెలకొల్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలియజేశారు.

రష్యా నుంచి రాకెట్లు వస్తాయా?

ఆ తర్వాత సభ్యులు రక్షణమంత్రిని, రష్యా నుంచి రాకెట్లు వస్తాయా అని ప్రశ్నించారు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి శ్రీ చవన్ తిరస్కరించారు

రష్యాతో ఆయుధాల తాలూకు ఒప్పందాన్ని వికరం చేసుకోడానికి రక్షణమంత్రిని మాస్కోకు రావలసిందిగా రష్యా ఆహ్వానించిందట గదా అని అడగ్గా, "ఏదేశము నన్నుదమ్మని ఆహ్వానించలేదు" అని శ్రీ చవన్ సమాధానం ఇచ్చారు.

అయితే ఇటువంటి ఏర్పాట్లు చేసుకోడానికి అమెరికా బ్రిటన్‌లకు శ్రీ టి. టి. కృష్ణమాచారిని ఎందుకు పంపించారు? అని శ్రీ భూపేశ్ గుప్త ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ: అప్పుడు రక్షణ మంత్రి చాలా ముఖ్యమైన పనులలో వున్నారు గనుక అట్లా జరిగింది.

ఆ జవాబు విని అంతా నవ్వారు. శ్రీ గుప్తాకుగూడా నవ్వువచ్చింది.

"జవాబు చమత్కారంగానే వుంది" అన్నారు.

మిగ్ విమానాల విషయమై ప్రశ్నించగా, రష్యాతో ఆ విమానాలను గూర్చిన మంతనాలు ఎంతో స్నేహపూర్వకంగా సాగాయని, మిగ్ విమానాల ఉత్పత్తిని గురించిన ఒప్పందంపై సంతకాలు జరిగాయ, ఇప్పుడు వాటి నిర్మాణంకోసం అన్ని సన్నాహాలు జరుగుతున్నాయని శ్రీ చవన్ మరికొన్ని ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

పరిస్థితులను బట్టి ఇతరదేశాలకు తిరిగి ఆయుధసహాయం కోసం ప్రతినిధి వర్గాలను పంపడం జరిగితే జరగ వచ్చునని, అది అంతా పరిస్థితుల పరిణామాలమీదఆధారపడి వుంటుందనిగూడా ఆయన చెప్పారు.

పంజాబు దావాలో సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: పంజాబ్ సివిల్‌సర్వంట్ డా. ప్రతాప్‌సింగ్ పెట్టుకున్న దరఖాస్తును దళలుచేస్తూ సుప్రీంకోర్టు తీర్పు యిచ్చిన విషయంపై లేవు రాజ్యసభలో దే యాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రకటనచేశారు. డా. సింగ్ పంజాబ్‌రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలుచేస్తూ లంచం దరఖాస్తు పెట్టుకున్నారు.

సుప్రీంకోర్టు తీర్పువల్ల పంజాబ్ ముఖ్యమంత్రి శ

సుప్రీంకోర్టు తీర్పులపై ఏర్పడు సమస్యలు

లోక్‌సభలో చర్చకు నిరాకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 సుప్రీంకోర్టు తీర్పులవల్ల ఏర్పడుతున్న ముఖ్యసమస్యలనుగూర్చి లోక్‌సభలో చర్చకు అనుమతించవలసిందిగా శ్రీ త్యాగి తెచ్చిన సావధాన తీర్మానాన్ని సభాపతి నేడు తిరస్కరించారు.

దేశంలో పరిపాలనను గురించి సుప్రీంకోర్టు విపరీత వ్యాఖ్యానాలు చేస్తున్నప్పుడు, ఆ విషయం లోక్‌సభలో చర్చకు రావలసివుంటుంది అని తమ తీర్మానంలో శ్రీ త్యాగి కోరారు.

శ్రీ త్యాగి విషయాన్ని సమస్యలో పెట్టుకొని ఈ తీర్మానాన్ని ప్రతిపాదించి వెల్లడించబడలేదు. కాని ఒక ఢిల్లీ మేజిస్ట్రేటు ప్రవర్తననుగురించి సుప్రీంకోర్టు గన్న చేసిన వ్యాఖ్యానం దృష్ట్యా ఈ తీర్మానం ప్రతిపాదింపబడినట్లు భావించబడుతున్నది.

(ఢిల్లీ పరిపాలనార్థం రాష్ట్రపతి ఒక మేజిస్ట్రేటు సుప్రీంకోర్టులో అఫిడవిట్ సమర్పించారు. ఆనకోర్టులో నిర్వాణలోవున్న ఒక కేసును ట్రాన్స్‌ఫరుచేయడానికి ఆ మేజిస్ట్రేటు నిరాకరించారు. ఈ విషయంపై నిన్న సుప్రీంకోర్టు తన అసంతృప్తిని వ్యక్తంచేస్తూ, తాని విచారించిన కేసును ట్రాన్స్‌ఫరు చేయాలంటూ వచ్చిన దరఖాస్తులోని ఆరోపణలనుగురించి ఒక మేజిస్ట్రేటు అఫిడవిట్ దాఖలు చేసుకోవడం చాలా విచిత్రంగా వున్నదంటూ వ్యాఖ్యానించడం జరిగింది.]

ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పులనుగురించి శ్రీ త్యాగి ఈ తీర్మానం రాగానే సభాపతిఇట్లా అన్నారు: "సుప్రీంకోర్టు తీర్పులనుగూర్చి ఇట్టి తీర్మానాలు చాలా వస్తున్నాయి. అయితే సుప్రీంకోర్టు అభిప్రాయాలనుగూర్చి ఇట్లా తీర్మానాలు తేవడం పనికిరాదు. తీసుకువచ్చేందుకు వీలులేదు. సుప్రీంకోర్టు నిర్ణయాలు ఇలా ముఖ్యమైనవి."

శ్రీ రంగా మన అందరిపక్కుల్లను రక్షించేది సుప్రీంకోర్టే.

సభాపతి: ప్రజల పక్కుల్లను రక్షించేది సుప్రీంకోర్టే అయితే ఆకోర్టు రోజుకు 6-7 నిర్ణయాలు ఇస్తూవుంటుంది. అందులో ప్రతిది ఇక్కడ చర్చకు విషయం కావడానికి వీలులేదు.

సభాపతి చేసిన నిర్ణయంపట్ల శ్రీ త్యాగి తమ అసమ్మతిని తెలియజేశారు. సభాపతి వెల్లడి మాటలు చాలావరకు అంగీకార్హమైనవే అయినా, పరిపాలనను గూర్చి ఆ కోర్టు వ్యాఖ్యానించినప్పుడు, సభవారికి ఆ తీర్పులనుగురించి చర్చించే అవకాశం వున్నదని శ్రీ త్యాగి వాదించారు.

సందాతో పంజాబ్ ప్రత్యర్థివర్గం చర్చలు

సుప్రీంకోర్టు తీర్పుపై రివిజన్ పిటిషన్

న్యూఢిల్లీ, సెప్టెం 5: పంజాబ్‌రాష్ట్ర ప్రత్యర్థివర్గ కాంగ్రేసు సభ్యులు నేటి సాయంత్రం ఇచట దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందాను కలుసుకున్నారు. శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పుదృష్ట్యా కేంద్రం పంజాబ్ ప్రభుత్వం విషయంలో చర్య తీసుకోవాలనివారు కోరినట్లు తెలుస్తున్నది.

వారు పునర్వ్యవస్థీకరించబడిన పార్లమెంటు సభ్యుల మండలి సభ్యుడైన శ్రీ ఎస్. కె. పాటిల్‌మకూడా కలుసుకున్నారు

అంతకుముందు పంజాబ్ సహకార, పంచాయతీరాజ్ శాఖల మంత్రి శ్రీ దర్బారాసింగ్ దేశీయాంగ మంత్రిని కలుసుకున్నారు.

సుప్రీంకోర్టు తన తీర్పులో చేసిన వ్యాఖ్యానాలు తొలగింపజేయటానికి రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టుకు రివిజన్‌పిటిషన్‌నుపెట్టవచ్చునని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ నేడు చండీగఢ్‌లో పత్రికా ప్రతినిధులకువెల్లడి చేశారు.

కర్నూలులో అనారోగ్య పరిస్థితులు

మున్సిపల్ ఛేర్మన్‌కు పౌరుల ఫిర్యాదులు

కర్నూలు, సెప్టెంబరు 5: పట్టణంలో మురికికాలువలు సరిగా లేవని, వీధులను సక్రమంగా పరిశుభ్రపరచడములేదని, రహదార్లు బాగుగాలేవని తమకు పౌరులు ఫిర్యాదులు చేస్తున్నారని కర్నూలు పురసభా సంఘాధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య తెల్పారు.

ఏ వీధికి వెళ్లినా ఇవే ఫిర్యాదులు వస్తున్నాయని, ఇందుకు బాధ్యులెవరా అని తెలుసుకునేందుకు పట్టణంలోని ప్రతివార్డులో ఆ వార్డు కౌన్సిలర్‌తో కలిసి తిరుగుచున్నానని, ఏ వార్డుకు వెళ్లినా ప్రజలు మంచినీటి కాళాయిలు కావాలని కోరుతున్నారని ఆయన అన్నారు.

నూతనంగా మున్సిపల్ కమిషనర్ పదవీ స్వీకారం చేసిన శ్రీ విశ్వనాథరెడ్డి కూడా పట్టణ పారిశుధ్యవిషయాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad; 42703

విదేశీ యాత్రలకు సౌకర్యాలు

రాజ్యసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: అంతర్జాతీయ సమావేశాలకు పోతున్నవారికి, ఇంకా ఇతర కార్యాలపై విదేశాలకు పోతున్నవారికి విదేశీ దవ్వం సమకూర్చడం విషయంలో, ఆ ప్రయాణాలు ఆవశ్యకమో కావో పరిశీలించడం, ప్రయోజనకారులో కాదో పరిశీలించడం — మామూలుగానే జరుగుతున్నదని ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాలసమయంలో విశదంచేశారు.

పాస్‌పోర్టులు ఇచ్చిన వారిలో గూడా కొందరికి విదేశీయాత్రలకు కావలసిన 'ఏ' ఫారములను మంజూరుచేయకపోవడంలోవున్న అర్థం ఏమిటని శ్రీ భాగోలీగుప్త, శ్రీ రాజపేయి ప్రశ్నించారు. విదేశీద్రవ్యంతో అవసరంలేని చోట్ల "ఏ" ఫారములు ఇవ్వడానికి అభ్యంతరంలేదని తనకు మాజీ ఆర్థికమంత్రి వ్రాసివున్నట్లు శ్రీ గుప్త ఈ సందర్భంలో వెల్లడిచేశారు.

రాజకీయాలతో సంబంధంవున్నవారు విదేశాలకు పోతూవున్నప్పుడు, ఆర్థికశాఖ, విదేశాంగశాఖ సలహాప్రకారం నడుచుకుంటూ వుంటుందని శ్రీమతి సిన్హా సమాధానం ఇచ్చారు.

ప్రతి గ్రామానికి మంచినీటి వసతి

3 వ ప్రణాళికాంతానికి ఏర్పాటు: ముఖ్యమంత్రిహామీ

హైదరాబాదు, సెప్టెంబరు 5: ప్రస్తుతము అమలుజరుగుతున్న తృతీయప్రణాళిక ఆఖరయే నాటికల్లా, రాష్ట్రంలో ప్రతి గ్రామానికి మంచినీటివసతి కల్పించాలని ప్రభుత్వం శ్రద్ధగా ఉన్నట్లు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ పత్రికావిలేఖరులతో చెప్పారు.

అనేక గ్రామాలలో గ్రామస్థులు మంచినీటికోసం మైళ్లతరబడి నడచిపోవలసివస్తోందని, కొన్ని గ్రామాలలో దిగుడుబావుల్లో నీళ్లతాగుతున్నారని, వారి కురుపులాంటి వ్యాధులు రావడానికి ఈ దిగుడుబావుల నీళ్లే కారణమని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

గ్రామాలల్లో పరిశుద్ధమైన మంచినీటి సరఫరాకు, ఏదో గట్టిచర్యలు తీసుకోవాల్సి ఉందని స్పష్టంచేశారు.

గ్రామీణ నీటిసరఫరా సమస్యను చర్చించడంకోసమని, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిణి డా. సుశీలానయ్యర్ సెప్టెంబరు 16 న ప్రత్యేకంగా ఢిల్లీలో ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రుల సమావేశానికి తాను హాజరవుతానని వెల్లడిస్తూ, ఢిల్లీ సమావేశం చర్చల ఫలితముగా గ్రామీణప్రాంతాలకు పరిశుద్ధమైన నీటి సరఫరా విషయంలో ఏదో కొంత జరగగలదని ముఖ్యమంత్రి ఆశించారు.

శ్రీ సంజీవరెడ్డి సెప్టెంబరు 14 న విమానంలో ఢిల్లీ వెడతారు. 15, 16 తేదీలలో అక్కడ ఉండి 17 న తేదీకి తిరిగి వస్తారు

సూర్యునిదగ్గర తోకచుక్క

మేరీలాండు, సెప్టెంబరు 5: జులై 26న వచ్చిన సూర్యగ్రహణం రోజున ఒక అమెరికన్ శాస్త్రజ్ఞుడు-డా॥ ఫ్రాన్సిస్‌దాన్‌బిడ్—సూర్యమండలం సమీపంలో ఒక తోకచుక్కను కనిపెట్టి, దాని చాయాచిత్రాన్నిగూడా తీశారు.

ఈ తోకచుక్క అక్కడ మినుకు మినుకుమంటూ వుంది. అయితే సూర్యునికాంతి ముందు ఏదీ కన్పించడం అసాధ్యం గనుక ఇప్పుడు ఈ తోకచుక్కను కనిపెట్టడం, దాని చాయాచిత్రాన్ని సంపాదించడమే విశేషంగా చెప్పబడుతున్నది.

అదీగాక సూర్యమండలానికి సమీపంలో ఇట్లా తోకచుక్క అంటూ వున్నట్లు తెలుసుకోవడం ఇదివరకు ఎప్పుడూ జరిగిన పనికాదు.

ఇప్పుడు ఇది కన్పించడంవల్ల సౌరమండలంలో తోకచుక్కల ప్రాధాన్యతకు సంబంధించిన పరిశోధనకు ఎంతో వీలుకల్గుతున్నదని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

దేశంలో ఉత్తమంగా పనిచేసే ఆర్టిసెన్సు ఫ్యాక్టరీకి సాలీనా బహుమతి ఇవ్వడానికి కలకత్తాలోని గన్ అండ్ షెల్ ఫ్యాక్టరీకి చెందిన సాంస్కృతిక విభాగంవారు నిర్ణయించారు. వారు బహూకరించే ట్రోఫీ నమూనా ఇది.

బర్మింగ్‌హాంలో జాతివిద్వేష కలహం

తుపాకిగుండుకు ఒక నీగ్రో బలి

బర్మింగ్‌హాం, సెప్టెంబరు 5: నిన్న రాత్రి ఈ నగరంలో పోలీసులకు నీగ్రోలకు జరిగిన కొట్లాటలో, ఒక నీగ్రో తుపాకిగుండుకుబలియైనాడు; మరో 8 మంది నీగ్రోలు గాయపడ్డారు. ఒక ప్రముఖ నీగ్రో నాయకుని ఇంటివద్ద బాంబు పేలిన అనంతరం, ఈ కొట్లాట జరిగింది.

మూడువారాలక్రితం ఆర్డర్‌షార్ప్ అనే ఆయన ఇంటివద్ద ఇలాగే ఒకబాంబుపేలింది. నీగ్రోలు రాళ్లు రువ్వుకుంటూ షార్ప్ ఇంటి వైపుకు వస్తుండగా, మధ్యలో పోలీసులు ఎదుర్కొని గాలిలో తుపాకులు పేల్చారు. ఒక నీగ్రో తుపాకి దెబ్బవల్ల చనిపోయాడని, మరో 15 గురు గాయపడ్డారని పోలీసులు చెప్పారు. పోలీసులలోకూడా చాలామందికి రాళ్లదెబ్బలు తగిలాయి.

శ్రీ ఆర్డర్‌షార్ప్ అయారు. బర్మింగ్‌హాంలో జాతివిభేదం అంతంకోసం సాగుతున్న పోరాటానికి నాయకుడు. ఆయన ఇంటిలో ఈ పేలుడు నిన్న రాత్రి జరిగింది. అయితేందువల్ల ఆయనకుగాని, ఆయన భార్యకుగాని, వారి 17 సంవత్సరాల కుమార్తెకుగాని ఏవిధమైన ప్రమాదము జరగలేదు. వారు సురక్షితంగా వున్నారు.

నిన్న ఈ పట్టణంలో ఇద్దరు నీగ్రో బాలురు శ్వేతజాతులకని ప్రత్యేకంగావున్న పాఠశాలలో చేరారు. తమ పేర్లను ఆపాఠశాలలో నమోదుచేయించుకున్నారు. దీనివల్ల గూడా తిరిగి ఈ పట్టణంలో శ్వేతజాతీయులు రెచ్చిపోయారు.

అలబామా గవర్నరు జార్జి వాలస్ బర్మింగ్‌హాం స్కూలుబోర్డువారిచేత నీగ్రోలనువెళ్ళగొట్టవలసివున్న పాఠశాలలను మూయిస్తున్నారు. ఇట్లా ఇంతవరకు మూడుపాఠశాలలు ఆయన అభ్యర్థనను అంగీకరించాయి.

న్యూయార్కులో విచిత్రం

ఇదిగ్గా ట్లావుండగా న్యూయార్కునుంచి విచిత్రమైన వార్త ఒకటివచ్చింది. ఇద్దరు నీగ్రోలు, ఒక శ్వేతజాతియువతి, "క్రేన్"లకు తమ్ము తాము తాళ్లతో బంధించుకొని, భూమికి 50 అడుగుల ఎత్తుగా వ్రేళ్లాడుతూ, భవననిర్మాతృపుపనులో జాతివిభేదాన్ని తొలగిస్తే తప్ప తాము క్రిందికి దిగివచ్చేది లేదన్న ప్రతిజ్ఞబట్టి ప్రదర్శన చేస్తున్నారు.

ఆ 'క్రేన్' అట్లావుండగా, దానిక్రింద దాదాపు 80 మంది పౌరహక్కుల వ్యవస్థాతాలు కువారు ప్రదర్శనలు చేశారు.

చాలా పాఠశాలల్లో నీగ్రో బాలబాలికలకు ప్రవేశం

న్యూయార్క్, సెప్టెంబరు 5: అమెరికా దక్షిణ రాష్ట్రాలలో పాఠశాలల్లో జాతి 'జాతి సమైక్యతా కార్యక్రమం' విన్న నజాయుగా జరిగిపోయింది. చాలా పాఠశాలల్లో నీగ్రో బాలబాలికలను చేర్చుకున్నారు ఎక్కడదౌర్జన్య సంఘటనలు జరగలేదు.

అలబామాలోని బర్మింగ్‌హామ్‌లో మాత్రం సుమారు 100 మంది తెల్లవాళ్లు నిరసన ప్రదర్శనం జరిపారు ముగ్గురు తెల్లవాళ్ళనీ, ఒక నీగ్రోనీ అరెస్టు చేశారు. గవర్నరు వాలెస్ జోక్యం కలగజేసుకోలేదు. జూన్‌లో ఈయువ విశ్వ విద్యాలయంలో నీగ్రోల ప్రవేశాన్ని ప్రతిఘటించటం, అధ్యక్షుడు కెనడీ కలుగజేసుకోవటం తెలిసిన సంగతులే.

రష్యన్ భాషలో తెలుగు నిఘంటువు ప్రచురణ

నాలుగేళ్లలో పూర్తిచేసే సంకల్పం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5. తెలుగు, మలయాళం, మరాఠీ కన్నడం గుజరాతీ భాషలకుప్రామాణికమైన రష్యన్ నిఘంటువులను తయారుచేసి వచ్చేనాలుగేళ్లలో ప్రచురించడానికి సోవియట్ యూనియన్ సంకల్పించినట్లు నిఘంటువుల సంపాదకుడు మకరెంకో వ్యాడిమార్ అఫనాసివిచ్ ఇవాళ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు. హిందీ నుడికారములు, సామెతలు, మొదలైనవాటిని రష్యన్ భాషలోకి తర్జుమాచేసి ఒక గ్రంథం ప్రచురిస్తామని కూడా ఆయన చెప్పారు. భారతీయ సోవియట్ పండితులు, శాస్త్రజ్ఞులు మార్చిడి పథకాన్ననుసరించి భారత ప్రభుత్వ ఆహ్వానం పై మాదేశంలో 2 నెలల పాటు గడపడానికి వచ్చారు.

కర్నూలు జిల్లాలో ప్రధాన రహదార్లు

త్వరలో హైవేస్‌శాఖ స్వాధీనం

కర్నూలు, సెప్టెంబరు 5; కర్నూలు జిల్లాలోని ముఖ్యమైన రహదార్లు త్వరలోనే హైవేస్‌శాఖకు అప్పగించబడుతాయని, ఈ విషయమై ప్రస్తుతము పరిశీలన జరుగుతున్నదని ఆంధ్రప్రదేశ్ రహదార్లను శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ తమను కలుసుకున్న రాయబారవర్గానికి తెల్పారు.

అళ్లగడ్డ నియోజకవర్గం శాసనసభ్యుడు శ్రీ సిద్ధి జయరాజు, రుద్రవరం సమితి అధ్యక్షుడు శ్రీ జి. తిమ్మారెడ్డి, శ్రీ ఆర్. వి. శేషాద్రిగార్లు మంత్రిని కలుసుకొని అళ్లగడ్డ తాలూకాలోని శిరువెళ్ల—రుద్రవరం రోడ్డును హైవేస్‌శాఖ తీసుకోవాలనీ, అహోబిలంవెళ్లే మార్గంలో వంతెనను వెంటనే నిర్మించేందుకు ఉత్తర్వులు పంపవలసిందిగాను కోరారు.

లడక్ పాలన

కేంద్రం తీసుకోడం అనవసరమని నెహ్రూ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: లడక్ పరిపాలనను కేంద్రప్రభుత్వం చేతనుంచి అవసరంలేదని, అన్నీ ఆలోచించిన తర్వాత, ప్రభుత్వం నిశ్చయించిందని ప్రధానమంత్రి నెహ్రూ నేడు లోక్‌సభలో చెప్పారు.

అక్కడ పరిపాలన యథాతథంగా చాలావరకూ సైనికాధికారులను బట్టే జరుగుతున్నది. పౌర ఉద్యోగుల నియామకం కూడా కేంద్రప్రభుత్వంతో సంప్రతింపులు అవసరమైనప్పుడు జరుగుతున్నది. అందుచేత పరిపాలనను కేంద్రప్రభుత్వం చేతనుంచి అవసరమని తలచలేదు. అని శ్రీ నెహ్రూ చెప్పారు.

అంతకుముందు విదేశీ వ్యవహారాల ఉపమంత్రి దినేష్‌సింగ్ లడక్‌లో కొన్ని చోట్ల పెరిస్ట్రాయికా తీసుకు వచ్చేవేళ జరిగిన సందర్భాలు తెలిసినవనీ, అవి విద్రోహచర్యల ఫలితమైనట్లు ఋజువు ఏమీ దొరకలేదనీ ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

లడక్ జిల్లాలో పాకిస్తానీ అనుకూలురు జొరబడిన జాడకూడా లేదనీ, టిబెట్టు కాంతి శిక్షణను పరిశీలించటం జరుగుతోందనీ కూడా ఆయన చెప్పారు

కాశ్మీర్ ప్రభుత్వం ఈ సమస్యను తమ చేతనట్లుగా ఎదుర్కొనటంలేదని [illegible] తీవ్రంగా వున్నదనేదిగా [illegible] అయిన అన్నారు. విప్రాంతంలో యున్న పత్రికా వార్తలని) వారు [illegible] చిందర కూడా. పి. ఐ.]

గ్రామీణ [illegible] 5 ఏండ్లు వైద్యసేవ

డాక్టర్లకు నిబంధన: రాష్ట్రప్రభుత్వాలకు సూచన

మైసూరు, సెప్టెంబరు 4: మొదటి 12 ఏండ్ల గవర్నమెంట్ సర్వీసులో డాక్టర్లు విధిగా 5 ఏండ్లు గ్రామీణ ప్రాంతాలలో పని చేసేటట్లుగా నిబంధనలను రాష్ట్రప్రభుత్వాలు రూపొందించాలని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డా॥ సుశీలానయ్యర్ సూచించారు.

అక్కడ కృష్ణరాజేంద్ర ఆస్పత్రితాలూకు పాతాలజీ బ్లాకు విస్తరణ భవనాలకు నిన్న ప్రారంభోత్సవం చేస్తూ, యువకులైన డాక్టర్లు సామాన్యమైన మనుష్యులకు సేవ చేయడానికి దృఢసంకల్పం చేసుకోవాలనీ, పట్టణ ప్రాంతాలలో వుండడానికి బదులు గ్రామాలకు పోవాలని డా॥ సుశీలానయ్యర్ సలహాఇచ్చారు.

శిక్షణపొందిన అధ్యాపకులు, పరికరాలు కొఱతగా వున్నందున దేశంలో ఇంకా ఎక్కువగా వైద్యకళాశాలలను ప్రారంభించడం వివేకవంతం కాదని డా॥ నయ్యర్ అన్నారు, పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులకు అసిస్టెంటుగా ఆరు సంవత్సరం ఎం, బి. బి. ఎస్. విద్యార్థులను వెయ్యాలని, బాగా తెలుసుకునేందుకు వైద్య విద్యార్థులకు యిది సహకారిగా వుంటుందని ఆమె సూచించారు.

షెడ్యూల్డుకులాలు, జాతులవారికి మా తమే భారతరాజ్యాంగము రక్షణ నిచ్చినదని, వెనుకబడినకులాలకు కాదని చెబుతూ, వెనుకబడినకులాలు స్వార్థానికి నిలయములై నవని, ప్రత్యేక ప్రయోజనాలు కల్పించబడినందున చాలామంది వెనుకబడినకులాలను స్వీకరించారని, ఈ వెనుకబడినకులానికి కల్పించే సౌకర్యాలన్నిటిని తాను వ్యతిరేకిస్తున్నానని డా॥ సుశీలానయ్యర్ అన్నారు.

వైద్యకళాశాలలకు కావలసిన సామగ్రినంతటిని సమకూర్చేందుకు ప్రభుత్వము శాయశక్తులా కృషిచేస్తున్నదని ఆమె హామీ యిచ్చారు. భారత్‌లో వైద్యవిద్యా ప్రమాణము ఆశించిన స్థాయికి వస్తుందని ఆశిస్తున్నామన్నారు. వైద్యకళాశాలల్లో బోధనా ప్రమాణాన్ని మెరుగుపరచాలని, పూర్తికాలం పనిచేసే అధ్యాపకులను నియమించాలని డా॥ నయ్యర్ విజ్ఞప్తిచేశారు

ఆకునూరు, తోట్లవల్లూరులో పొదుపు ఉద్యమాలు

విజయవాడ, సెప్టెంబరు 2: కృష్ణాజిల్లాలోని ఆకునూరుగ్రామంలో 25 కుటుంబాలు, తోట్లవల్లూరులో 35 కుటుంబాలూ పొదుపు ఉద్యమాలు లేటిస్ట్ పోస్టు ఆఫీసు డిపాజిట్ ఎకౌంట్లు నెల 30 వ తేదీ నుంచి ప్రారంభించారు. ఈ గ్రామాలలో జిల్లా పౌరసంబంధ అధికారి శ్రీ కె. నాగభూషణరెడ్డి, జిల్లా పొదుపు అధికారి శ్రీ వి. కె. ఎందరాజు, ఆయా బ్లాకుల అభివృద్ధి శాఖోద్యోగులు, పంచాయితీ బోర్డుల అధ్యక్షులు మరి కొందరు సహకారంతో జాతీయ పొదుపు ఉద్యమ ప్రాంతీయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ జి. భుజంగరావు ప్రతియింటికీవెళ్లి ప్రచారం చేసిన ఫలితంగా పైపద్దుల ఆరంభమయ్యాయి. (స్వ వి.)

వియత్‌నాం బియ్యం 10 వేలటన్నుల దిగుమతి

సైగాన్‌తో భారత ప్రభుత్వ ఒప్పందం

సైగాన్, సెప్టెంబరు 5: దక్షిణ వియత్‌నాంనుంచి 10 వేలటన్నుల బియ్యం దిగుమతి నీలుగా భారతప్రభుత్వం దేశీయ ప్రభుత్వంతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నది.

ఈ ఒప్పందంమీద మొన్న పంతకాలు జరిగాయి భారతదేశం తరఫున కాన్సుల్ జనరల్ శ్రీ జె. కె. గాంగూలీ, దక్షిణ వియత్నాం తరఫున అరికి వ్యవహారాల కార్యదర్శి శ్రీ హోవాంగ్ ఖోథాస్ సంతకాలు చేశారు.

అడ్వర్టయిజింగ్ క్లబ్

బెంగుళూరు, సెప్టెంబరు 4: అడ్వర్టయిజింగ్ పరిజ్ఞానాన్ని పెంపొందించే విధంగా ఇక్కడ 'అడ్వర్టయిజింగ్ క్లబ్' ఏర్పాటు చేయబడినది. ఈ క్లబ్‌కు రేపు మైసూరు మంత్రి శ్రీ ఆర్. ఎం. పాటిల్ లాంఛనంగా ప్రారంభోత్సవం చేస్తారు. క్లబ్ నిర్వాహక సంఘానికి క్రిందివారు ఎన్నికయినారు: శ్రీయుతులు ఆర్. ఆర్. దివాకర్ (అధ్యక్షుడు), బి. వి. భండారి (ఉపాధ్యక్షుడు), వి. ఆర్. వి. రఘవన్, ఎం. వి. సుబ్రహ్మణ్యం, ఎస్. ఎస్. సుబ్బన్, ఎస్. జె. రాజారావ్, కె ఎస్ రంగాప్పాచార్, ఎస్. కె. శేషాద్రి (సభ్యులు), జార్జి కరుణల్ (కోశాధికారి), కె. వి. కృష్ణమూర్తి (కార్యదర్శి).

సంపూర్ణ రామేశ్వర యాత్ర
వివరాలకు: సీతారామ యాత్రా స్పెషల్ తిరుపతి, చిత్తూరుజిల్లా.

స్థలము అమృతము
వరంగల్లు నగరంలో రైల్వేస్టేషన్ సమీపమున, మార్కెట్టు ప్రక్కగా, సుమారు 24000 చ॥ గజ (రమారమి 5 ఎకరాలు) ఖాళీ జాగా, మూడువైపుల రోడ్లుతో భారీ పరిశ్రమలకు, కాలనీ నిర్మాణమునకు, ఫ్యాక్టరీకెడ్, గిడ్డంగులు, ఆఫీసు భవనం, ప్రక్కనే నివాస భవనము, అన్నీ మంచి కట్టడములు, లైట్, కరెంటు నీరు, ఫోను వసతులతో—అమ్మవైనది కొనేవారు, రెండు విడిభాగాలుగా తీసుకోదగినది వివరములకు: మె॥ అబిద్ & కిం., బికాజి ఆయిల్ మిల్లు, వరంగల్లు. (సి. రైల్వే.)

పండిత డి. గోపాలాచార్యులవారి
ఔషధామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ట్రైవెల్) లిమిటెడ్
మదరాసు-17

వినియోగదారుల సహకార సంఘాలు

నిర్వహణకు విదేశీ నిపుణులు: కేంద్రమంత్రి డే వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: కేంద్రప్రభుత్వం సంకల్పించిన వినియోగదారుల సహకారసంఘాల పథకం, ఈ ఆర్థిక సంవత్సరాంతానికి ముందే సిద్ధిస్తుందని కేంద్ర సమాజ అభివృద్ధి సహకార శాఖమంత్రి శ్రీ ఎస్. కె. డే పేర్కొన్నారు.

ఈ పథకాన్ని అమలుజరుపటానికి మూడు సమస్యల—ఉన్నతస్థాయిలో మాయిషీ సిబ్బంది, ప్రైవేటు రంగంలో ఉత్పత్తిచేయబడిన సరుకులు, యూ సంఘాలను నడపటానికి కావలసిన సిబ్బంది—ఎదురవుతున్నాయని పార్లమెంటు వరకు ఈ పథకంపుల సంఘ సమావేశంలో యీ కార్యక్రమాన్ని పరిశీలించేటి సాధించిన పురోభివృద్ధిని సమీక్షిస్తూ రష్యా రుమేనియా [illegible] సిబ్బంది ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, దీనికి కావలసిన కొందరు ఉన్నతోద్యోగులను అభివృద్ధిచెందిన దేశాలనుంచి పిలిపించాలని ఆలోచిస్తున్నట్లు శ్రీ డే వెల్లడించారు. ఈ విషయంలో తగు సహాయం చేయటానికి అంతర్జాతీయ సహకారవ్యవస్థ సుముఖంగా ఉంటుందనే ఆశిస్తున్నానన్నారు. వినియోగదారుల సహకారసంఘాలను రెండవదశలో తాలూకా పట్టాలలో గూడా వ్యవస్థీకరించాలని కొందరు సభ్యులు సూచించారు.

నీఫా అపజయాలపై కాంగ్రెస్‌పార్టీ చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: నీఫా అపజయాల తాలూకు నివేదికపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సెప్టెంబరు 7 న చర్చిస్తుంది.

ఆటా గేట్లైనా పాకిస్తాన్ విమానయాన ఒప్పందంమీద, అస్సాంలోనికి పాకిస్తానీల ఆక్రమణ ప్రదేశంమీద గూడా ఈ సందర్భంలో చర్చ జరగవచ్చు.

ప్రయాగ ప్యాసింజరు పట్టాలు తప్పిన వైనం

17 మందికి గాయాలు

పట్నా, సెప్టెం 4: బోగ్యనికి పోతున్న ప్రయాగప్యాసింజరు జరుగ్రా బరవ్ని జంక్షన్ సెక్షన్‌లో నహేగ్‌కుండ్, వసవో స్టేషన్ మధ్య పట్టాలు తప్పి వల్ల ప్రమాదానికి గురియయి ది. ఈ సందర్భంలో 17 మందికి దెబ్బలు తగిలాయి.

7 పెట్టెలు పట్టాలు తప్పాయి. క్షతగాత్రులకు రైల్వే డాక్టర్లు వైద్యం చేశారు.

జడివానలవల్ల రైలుమార్గంలో దెబ్బతిన్నందువల్ల ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది

రాబర్ట్ షూమన్ మృతి

మెట్జ్, సెప్టెంబరు 4: మాజీ ఫ్రెంచి ప్రధాని శ్రీ రాబర్ట్ షూమన్ తమ 77 వ యేట నేడు మరణించారు.

మీకు తెలుసా?
సంతుష్టి చేకూర్చగలవి మరొకటిలేదు
కృష్ణా మిఠాయిలవలె
పరిశుభ్రమైన చెరుకు గానుగ అడిన చక్కెరతో పరిపూర్ణమైన ఆరోగ్యసూత్రాల ననుసరించి తయారుచేయబడిన కృష్ణా మిఠాయిలు.
పిల్లలు గంతేస్తారు! పెద్దలు ఆదరిస్తారు!!
ఉత్పత్తిదారులు
ది కె. సి. పి. లిమిటెడ్
38, మౌంట్ రోడ్, మద్రాసు-6
K.C.P.22-SA

ప్రతి జత బాగా మన్నును
ఇవిగో! మంచి సదుపాయమైన వాటిని కోరేవారికి జోళ్లు. శ్రేష్ఠమైన చర్మంతో, త్వరగా అరగని సోల్‌తో దృఢంగా చేయబడినవి. ఆకారం చెక్కు చెదరనందున ఎక్కువ కాలం మన్నును.
ఒక జత వాడి నాటి పనితనాన్ని, సదుపాయాన్ని అనుభవించి చూడండి.
Bata
లాంగ్‌లైన్ అప్పర్స్ 16.50
లాంగ్‌లైన్ న్యూబడ్ 14.95
ఈజీ 22.95
మాధురి 13.50
సుచిత్ర 13.50